ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కేదార్‌నాథ్ యాత్రలో హెలికాప్టర్ల సేవల భద్రతపై అనుమానాలు



fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-06-2025 మంగళవారం

## ఢిల్లీ టిటిడి కళాశాలలో వృత్తి కోర్సులు



కళాశాల ప్రవేశాలలో తెలుగు విద్యార్థులకు కోటా

తిరుమల : దేశ రాజధాని ఢిల్లీ నగరంలో తిరుమలతిరుపతి దేవ స్థానం నడుపుతున్న శ్రీవేంకటేశ్వర కళాశాలలో విద్యార్థులకు ఉపాధి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు సూచించారు. కళాశాలలో అవసరమైన మౌళిక సదుపాయాల పనులను ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎస్వీకళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. టిటిడి ఆధ్వర్యంలోని ఢిల్లీలోని ఎస్వీ కళాశాల 155వ సమావేశం తిరుపతిలోని పద్మావతి అతిధి గృహంలో టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఈఓ శ్యామలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి టిటిడి బోర్డుసభ్యులు డాక్టర్ పనబాకలక్ష్మి, శాంతారాం, ఎస్.నరేశ్ కుమార్, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, టిటిడి ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ సత్యనారా యణ, టిటిడి డిఇఓ వెంకటసునీల్, గవర్నింగ్ బాడీ ప్రతినిధులు పాల్గొన్నారు. మౌళిక సదుపాయాలు ఈ సందర్భంగా ఛైర్మన్ హోదాలో బిఆరా నాయుడు మాట్లాడుతూ ఢిల్లీలోని కళాశాలలో టిటిడి ప్రతిష్ట మరింత పెంచేలా ఎస్వీకళాశాలను రూపొందించాలన్నారు. ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్వీకళాశాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఉత్తరాదివైపున ఉన్న టిటిడి ఆలయాల్లో, ఢిల్లీలోని ఎస్వీకళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఇఇ విభాగాన్ని ఏర్పాటుచేయాలని ఛైర్మన్ నాయుడు ఈఓ శ్యామలరావుకు సూచించారు. కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉద్యోగ పోటీపరీక్షలకు శిక్షణ నిచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. భవనాల పునర్నిర్మాణం కళాశాలలో పారిశుద్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంజనీరింగ్ మరమ్మతులను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. కాలంచెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్నిర్మాణం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీ తో కళాశాల ప్రవేశాలలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులుచేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డాక్టర్ వఝుల రవి ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్, ఈఓ దృష్టికి తీసుకువచ్చారు.

## కేదార్‌నాథ్ యాత్రలో హెలికాప్టర్ల సేవల భద్రతపై అనుమానాలు



హిమాలయ పర్వతాల్లో ఉన్న పవిత్ర కేదార్‌నాథ్ ధామ్ యాత్ర సీజన్‌లో హెలికాప్టర్ ప్రయాణాలు అనివార్యమవుతున్నాయి. భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో, వృద్ధులు, పిల్లలు, శారీ రకంగా బలహీనులు ఎక్కువగా హెలికాప్టర్లను ఆశ్రయిస్తున్నారు. అయితే, ఇటీవల తరుచూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో హెలికాప్టర్ సేవల భద్రతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. 15వ తేదీ ఘోర ప్రమాదం: కేదార్ నాథ్ ధామ్ నుంచి గుప్తకాశీకి ప్రయాణిస్తున్న ఈ హెలికాప్టర్ 15న ఉదయం 5:17 గంటలకు టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రతికూల వాతా వరణం కారణంగా మార్గం తప్పి కూలిపోయింది. కాగా, గత ఆరు వారాల్లో ఉత్తరాఖండ్‌లో ఇది ఐదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఈ తాజా ప్రమాదం తర్వాత, పలువురు ప్రత్యక్ష సాక్షులు, ప్రయాణికులు ముందుకు వచ్చి, తాము ఎదుర్కొన్న భయానక అనుభవాలను వివరిస్తూ నిర్వహణ లోపాలపై ప్రశ్నలు లేవ నెత్తారు. ప్రత్యక్ష సాక్షుల ఆవేదన: జూన్ 14న హెలికాప్టర్‌లో ప్రయాణించాలని భావించిన పర్యాటకులు ప్రశాంత్ పాటిల్, రాహుల్ కిరాడ్, డాక్టర్ మేఘనాశర్మ తదితరులు తమ అను భవాలను మీడియాతో పంచుకున్నారు. సహ స్త్రధార హెలిప్యాడ్ నుంచి ఉదయం 7 గంటలకు బయలుదేరాల్సిన తమ విమానం టెక్నికల్ సమస్యల కారణంగా పదేపదే ఆలస్యమై, చివరికి రద్దయిందని తెలిపారు. తమను గుప్తకాశీలో ఉండి, మరుసటి రోజు ఉదయం 4:20 గంట లకు తిరిగి రావాలని సిబ్బంది కోరినట్టు చెప్పారు. అయితే, వారు ఎక్కాల్సిన హెలికాప్టర్ అసలు రాలేదు. తొలుత హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయిందని చెప్పినా, ఆ తర్వాత ఎలాంటి స్పష్ట మైన సమాచారం ఇవ్వలేదని వారు వాపోయారు. ప్రతి హెలికాప్టర్‌లో ఏడు గురు వ్యక్తులను ఎక్కిస్తున్నారని, వారికి ఎలాంటి స్పష్టమైన సమాచారం గానీ, సరైన సాంకేతిక సహాయం గానీ అందించడం లేదని ప్రయా ణికులు ఆరోపించారు. గ్రౌండ్ సిబ్బంది ప్రవర్తన ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, నిర్లక్ష్యంగా వ్యవ హరించారని, సరైన భద్రతా సూచనలు ఇవ్వలేదని, సమన్వయం కొరవడిందని, ప్రయా ణ సమయంలో తరచూ తీవ్రమైన కుదుపులకు లోనయ్యామని వారు తెలిపారు. హెలికాప్టర్‌లో ప్రయాణించడం అంటే ఎగిరే శవపేటికల్లో ప్రయాణించినట్టుగా ఉందని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. తమతో పాటు కేదార్‌నాథ్‌కు బయలుదేరిన తోటి యాత్రికులే ప్రమాదానికి గు రైన హెలికాప్టర్‌లో ఉన్నారని తెలిసి తాము తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాలు ప్రశ్నార్థకంగా: ప్రమాదం జరిగిన తర్వాత వెలుగులోకి వస్తున్న వివరాలు హెలి కాప్టర్ సేవల నిర్వహణపై తీవ్ర అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సమన్వయ లోపం, టేకాఫ్‌కు ముందు చేప ట్టాల్సిన తనిఖీల కొరత వంటి భద్రతా నియమావళి పూర్తిగా విఫలమైనట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సమయానికి సమా చారం ఇవ్వకపోవడం, వాతావరణ పరిస్థితులను బేఖాతరు చేయడం వంటివి తక్షణమే సంస్క రణలు చేపట్టకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. డిమాండ్లు: ఈ ఘటనతో బాధితుల కుటుంబాలు, ఇటీవలి ప్రయాణికులు, సామాజిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తక్షణ దర్యాప్తు చేపట్టాలి, ప్రైవేట్ హెలికాప్టర్ సంస్థలపై నియంత్రణ విధించాలి, ప్రతి విమాన సేవకు ముందు టెక్నికల్ క్లియరెన్స్ తప్పనిసరి చేయా లి. గ్రౌండ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి. యాత్రా సీజన్‌లో ప్రమాణాలను పునఃసమీ క్షించాలి.

## వైసీపీ కార్యకర్తల విగ్రహావిష్కరణకి జగన్ సహా 100 మందికి అనుమతి

భద్రతా కారణాలతో పోలీసులు కీలక నిర్ణయం

పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ మండలం రెంటపాల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం రేపు ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరుకానుండటంతో జిల్లా రాజకీయ వేడి పెరిగింది. అయితే భద్రతా కారణాలతో పోలీసులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. జగన్‌తో పాటు కేవలం వంద మందికే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతి ఇచ్చారు. వైసీపీ సత్తెనపల్లి ఇన్‌చార్జి సుధీర్ భార్గవ్ రెడ్డి పోలీసులను సంప్రదించి, జగన్ పర్యటనకు అవసరమైన భద్రతా అనుమతుల కోసం అధికారికంగా దరఖాస్తు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైసీపీ వర్గాలు సుమారు 30,000 మందికిపైగా హాజరవుతారని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, గ్రామంలోని విగ్రహావిష్కరణ స్థలం అత్యంత చిన్న ప్రదేశమని, అక్కడికి వెళ్లే దారి కేవలం పది అడుగుల వెడల్పుతో మాత్రమే ఉందని ఎస్పీ వివరించారు. పైగా, ఆ దారికి ఇరువైపులా నివాస గృహాలు ఉండటం వల్ల జనసాంద్రత ఏర్పడితే ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశముందని ఆయన స్పష్టం చేశారు. పూర్వానుభవాల దృష్ట్యా పోలీసుల జాగ్రత్త గతంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పలు విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో కొన్నిచోట్ల అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఈసారి ఏ విధమైన ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు చర్యలే తీసుకుంటున్నామని ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. ఇది కేవలం భద్రత కోణం నుంచే తీసుకున్న నిర్ణయమని, రాజకీయ అంశాలు ఇందులో లేవని ఆయన స్పష్టం చేశారు. మాజీ సీఎం జగన్ కాన్వాయ్‌కు అనుమతి ఉన్నట్టు, అదనంగా కేవలం మూడు వాహనాలకు మాత్రమే ప్రవేశం లభిస్తుందని వివరించారు. వంద మందికి మించి ఎవ్వరూ ఆ ప్రదేశానికి ప్రవేశించలేరని, నియమాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతలకే అత్యధిక ప్రాధాన్యత జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ పోలీసు విభాగం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని ఎస్పీ అన్నారు. అనుమతులు శాస్త్రీయంగా నిర్ణయించబడిన ప్రమాణాల ఆధారంగా మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ ఉద్వేగాలను నియంత్రించుకుని, పోలీసు అధికారులకు సహకరించాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో వైసీపీ శ్రేణులు, గ్రామస్థులు పోలీసు మార్గదర్శకాలను గౌరవించి, కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందడుగు వేయాలని అభ్యర్థించారు.



## అక్రమ నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ కీలక నిర్ణయం

అక్రమ నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ గట్టి గట్టిగా: ఇక కఠిన చర్యలే! హైదరాబాద్ నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇప్పుడు గట్టిగా వ్యవహరించేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల హైకోర్టు తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు, అలాగే అనుమతి తీసుకున్న ప్లాన్‌కు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టే వారిపై ఇకపై రూత్ లెస్ యాక్షన్ తీసుకోవాలని నిర్ణయించారు. జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తాజాగా సర్క్యులర్ విడుదల చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ప్లాన్‌ను ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాలు వెలుగు చూసిన వెంటనే వాటిని సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ చట్టం 1955లోని సెక్షన్ 461తి ప్రకారం చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన టీజీబీపాస్ విధానాలను కూడా గుర్తు చేశారు. అక్రమ/తీసుకున్న అనుమతిని ఉల్లంఘిస్తూ చేపట్టిన నిర్మాణాలను అధికారులు గుర్తించిన వెంటనే సీజ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాక, ఇప్పటికే అక్రమంగా నిర్మించిన భవనాల్లో ఎవరైనా నివసిస్తున్నట్ల యితే, వారికి మూడు రోజుల వ్యవధి ఇవ్వాలని, ఆ తర్వాత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సర్క్యులర్‌లో పేర్కొన్న విధంగా, అక్రమంగా నిర్మించిన భవనాల్లోని ప్రవేశ ద్వారా లు, మెట్లు, లిఫ్టులు, ర్యాంపులు అన్నింటినీ ఎర్రటి రంగు రిబ్బన్‌తో మూసివేయాలి. ప్రజ లకు స్పష్టంగా నిబంధనలు తెలిసేలా చర్యలు తీ సుకోవాలని అధికారులకు సూచించారు.




## కాళేశ్వరం విచారణ కీలక మలుపులతో మంత్రులతో సీఎం రేవంత్ భేటీ




తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఏర్పాటు చేసిన కమిషన్ విచారణ కీలక మలుపు తిరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి సంబంధించిన మంత్రివర్గ తీర్మానాల వివరాలు ఇవ్వాలని కాళేశ్వరం కమిషన్ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్, మాజీ మంత్రులు హరీష్, ఈటలను కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కేబినెట్ ఆమోదంతో అన్ని నిర్ణయాలు తీసు కున్నామని కేసీఆర్, హరీష్‌రావు, ఈటల చెప్పడంతో కమిషన్ ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆనాటి సమాచారం మంత్రివర్గ తీర్మానాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ నెల 13న నీటిపారుదలశాఖ కు కూడా లేఖ రాసింది. అధికారులకు ఆదేశాలు కాళేశ్వరం కమిషన్ రాసిన లేఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న మంత్రుల సమావేశంలో చర్చించారు. అంతేకాదు కమిషన్‌కు అన్ని వివరాలు ఇవ్వాలని అధికారులను కూడా ఆదేశించారు. ఈ కమిషన్ లేఖను సీరియస్‌గా తీసుకున్న ఆయన, అన్ని అవసరమైన సమాచారం, పత్రాలు వెంటనే కమిషన్‌కు అందించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకతకే పెద్దపీట వేస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు.

## అవసరమైతే అసెంబ్లీని ముట్టడిస్తాం : జోగి రమేష్



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు పై తీవ్ర విమ ర్శలు గుప్పిస్తూ సంచలన వ్యాఖ్య లు చేశారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమ లు చేయకపోతే, అవసరమైతే సీఎం నివాసాన్ని మాత్రమే కాకు ండా శాసనసభను కూడా వెను కాడమ హెచ్చ రించారు. ఇబ్రహీం పట్నంనుంచి విలేకరుల సమా వేశంలో ఇబ్రహీంపట్నంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభు త్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు. ప్రజా పక్షాన నిలబడి పోరాడతామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీలపై పోరు ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రజల తలరాత మార్చేదామన్న హామీలు ఆవిరైపోతే, తామేం చూస్తూ కూర్చోం. న్యాయం కోసం పోరాటం తప్పదు, అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ వివాదం కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు గలసిన విధానం ప్రజాస్వామ్యానికి కళంకమని జోగి రమేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ అక్కడ విజయం సాధించిందని విమర్శించారు. సీల్డ్ కవర్‌లో ఏముందో వారం రోజులుగా ఎందుకు తెరవలేదు? కొండపల్లి మున్సిపాలిటీ నుంచే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత ఉందో, వ్యతిరేకత ఉందో తేలిపోతుంది. దమ్ముంటే మళ్లీ అక్కడ ఎన్నికలు నిర్వహించండి, ప్రజలు మీకు ఓట్లు వేస్తారో లేదో తెలుస్తుంది" అని సవాల్ విసిరారు. వసంత కృష్ణప్రసాద్‌పై ఘాటు వ్యాఖ్యలు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను ఉద్దేశించి జోగి రమేశ్ వ్యాఖ్యానిస్తూ, వసంత కృష్ణప్రసాద్ ఓ బుడంకాయ్. నందిగామలో ఎందుకు ఓడిపోయాడో చెప్పాలి. ఆయనకు రాజకీయ భిక్ష పెట్టింది వైసీపీ, జగన్మోహన్ రెడ్డి కాదా?" అని ప్రశ్నించారు. ప్రజా పోరాటం కొనసాగుతుంది ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతామని జోగి రమేశ్ ఈ సందర్భంగా తెలిపారు. శాసనసభలోనే కాదు, రోడ్లపై కూడా ప్రజా హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు.

## మధ్యవర్తుల అక్రమ వసూళ్లు

ఆన్‌లైన్ పోర్టల్ ఉపయోగించి భవిష్య నిధి ఖాతాలకు సంబంధించిన సేవలు అందిస్తామని ముందుకొచ్చే మధ్యవర్తులతో అప్రమత్తంగా వ్యవ హరించాలని, తమ చందాదార్లను ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ హెచ్చరించింది. కీలక సమా చారం వారి చేతికి వెళ్లకుండా చూడాలని స్పష్టం చేసింది. సేవలను వేగంగా, పారదర్శకంగా, విని యోగదారు హితంగా అందించేందుకు ఈపీ ఎఫ్ఓ వరుసగా సంస్కరణలు చేపడుతోందని కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 7 కోట్ల మందికి పైగా చందాదార్లు.. ఈపీఎఫ్ఓలో సు మారు 7 కోట్ల మందికి పైగా చందాదార్లు ఉన్నారు. ఇందులో ప్రైవేటు, ప్రభుత్వ రంగ సం స్థల ప్రస్తుత, మాజీ ఉద్యోగులు ఉన్నారు. పలు సైబర్ కేఫ్ ఆపరేటర్లు/ఫిన్‌టెక్ కంపెనీలు చందా దార్ల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి, సేవలు అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిం దని ఈపీఎఫ్ఓ తెలిపింది. వాస్తవానికి ఈ సేవ లన్నీ ఈపీఎఫ్ఓ ఆన్‌లైన్ పోర్టల్‌లో చందాద థర్డ్ పార్టీలకు అనుమతి లేదు ఈపీఎఫ్ఓ సం బంధిత సేవలు అందించేందుకు థర్డ్‌పార్టీ కంపె నీలు, మధ్యవర్తులు ఆర్థిక వివరాలు తీసుకుని.. వాటిని దుర్వినియోగం చేస్తే చందాదార్ల నష్టపోవాల్సి ఉంటుందని తెలిపింది. ఇలాంటి సేవలు బయటి సంస్థలు/వ్యక్తులకు ఈపీఎఫ్ ఓ అనుమతి ఇవ్వలేదని వెల్లడించింది.




## తీవ్ర జ్వరంతో హరీశ్ రావు

బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సోమవారం అనారోగ్యానికి లోనయ్యారు. ఉన్నట్టుండి జ్వరం, అలసట బాధించడంతో ఆయనను కుటుంబ సభ్యులు బేగంపేటలోని కిమ్స్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు ఆయనకు చికిత్స అంది స్తున్నారు. ఫార్ములా ఈరేస్ కేసు క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఏసీబీ ఎదుట విచారణకు హాజం య్యారు. విచారణ పూర్తయ్యాక కేటీఆర్ మీడియాతో మాట్లాడేందుకు హరీశ్ రావుతో కలిసి సమావేశానికి వచ్చారు. అయితే అప్పటికే హరీశ్ జ్వరంతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. మీడియా సమావేశం మధ్యలోనే అస్వస్థత మీడియా సమావేశం మొదలైన కొన్ని నిమిషాల్లోనే హరీశ్ ఆరోగ్యం మరింత దెబ్బతింది. బహుశా ఎక్కువసేపు నిల్చోవడం వల్ల మరింత అలసట వచ్చిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పరిస్థితిని గమనించిన కేటీఆర్ సమావేశం మధ్యలోనే ముగించి, హరీశ్ రావును పంపించేశారు. వెంటనే హాస్పటల్‌కి తరలింపు అనారోగ్యం విషయంలో ఆలస్యం చేయకుండా కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు వెంటనే హరీశ్‌ను కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు తదితర ఆరోగ్య వివరాలను పరిశీలిస్తున్నారు. చికిత్స కోసం ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. హరీశ్ రావు అస్వస్థతకు గురయ్యారన్న వార్త తెలియగానే బీఆర్ఎస్ కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో కిమ్స్ ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో కిమ్స్ వద్దకు చేరుకున్నారు. పలువురు నేతలు, ఎమ్మెల్యేలు కూడా అతని ఆరోగ్య పరిస్థితిపై తెలుసుకోవడానికి ఆసుపత్రికి వచ్చారు. ప్రస్తుతం హరీశ్ పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.



## ఎసిబికి చిక్కిన అవినీతి చేప

మార్కాపురం : ప్రకాశం జిల్లా, జల వనరుల శాఖ ఒంగోలు జిల్లా మార్కాపురం డివిజన్ కార్యాలయం పై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు, ఈ దాడు లలో ఒక గుత్తేదారుడినుండి 30 వేల రూపా యలను లంచంగా పుచ్చుకుంటూ ఇరిగేషన్ శాఖ సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ హెడ్డ్ కే శ్రీనివాసరావు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ పట్టుబడ్డారు, అంతేకాకుండా అధికారులు కార్యా లయం సోదా నిర్వహించినప్పుడు శ్రీనివాసరావు ఆఫీసుగదిలో మద్యం దొరికినట్లు తెలిసింది, ఈ సందర్భంగా ఏసీబీ అధికారి పాత్రికేయులతో మాట్లాడుతూ జల వనరులకు సంబంధించి ఒక గుత్తేదారుడు చేసిన మూడు అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కావలసి ఉంది, సదరూ బిల్లులను సకాలంలో తయారుచేసి మం జూరు చేయించేందుకుగాను గుత్తేదారుడు నుండి సీనియర్ అసిస్టెంట్ అయిన కే శ్రీనివాసరావు 30 వేలరూ పాయలను లంచంగా ఇవ్వమని కోరినట్లు గుత్తేదారులు అనిశా అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అధికారులు గుత్తే దారుడు అధికారులకు ఆశ్రయించడంతో సోమ వారం ఏసీబీ బృందం గుత్తేదారుడు ప్రణా ళిక ప్రకారం కార్యాలయం పై దాడులు నిర్వ హిం చారు, గుత్తేదారుడు నుండి ఇరిగేషన్ శాఖ సీని యర్, శ్రీనివాసరావు నగదును పుచ్చు కుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు, ఇదే సమ యంలో అధికారులు కార్యాలయంలో సోదాలు నిర్వహిం చి దస్త్రాలు పరిశీలిస్తున్న సమయంలో కార్యా లయంలో మద్యం సీసాలు లభ్య మయ్యాయి.

# హైదరాబాద్ మెట్రోపై టీజీ సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో రెండో దశ (బి) ప్రాజెక్టుకు రూ.19,579 కోట్లతో పరిపాలనా పరమైన అనుమతిని మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి ఇళంబర్తి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. రెండో దశలో మొత్తం 86.1 కిలోమీటర్ల మేర మూడు కొత్త కారిడార్లను నిర్మించనున్నారు. కారిడార్ 9లో శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్‌సిటీ (స్కిల్స్ యూనివర్సిటీ) వరకు 39.6 కిలోమీటర్లు, కారిడార్ 10లో జేబీఎస్ (జూబ్లీ బస్ స్టేషన్) నుంచి మేడ్చల్ వరకు 24.5 కిలోమీటర్లు, కారిడార్ 11లో జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 22 కిలోమీటర్లు నిర్మించనున్నారు. ఈ మూడు కారిడార్లు నగర శివారు ప్రాంతాలకు మెట్రో సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇదివరకు నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన విషయం తెలిసిందే. అప్పట్లోనే హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలను ఆయనకుఅందజేశారు. అవుటర్ రింగ్ రోడ్, రింగ్ రైల్వే ప్రాజెక్టు, హైదరాబాద్ బెంగళూరు డిఫెన్స్ కారిడార్, వంటి ప్రతిపాదనలు మోదీకి అందజేసిన వాటిల్లో ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం నుండి 3,524 కోట్ల రూపాయలను తీసుకోనుంది. కేంద్రం వాటా 18 శాతం. జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ ఏజెన్సీ, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్, ఎన్డీబీ నుంచి 9,398 కోట్ల రూపాయలను సమీకరించనుంది. కీలకమైన ముందడుగు ఆయా బ్యాంకులన్నింటి వాటా 48 శాతంగా ఉంటుంది. ఇక పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ కింద 783 కోట్ల రూపాయలను సేకరిస్తుంది. పీపీపీ వాటా నాలుగు శాతంగా నిర్ధారించింది. ఈ మేరకు మెట్రో పాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ కార్యదర్శి ఇళంబర్తి జీవో జారీ చేశారు.త్వరలోనే ఈ పరిపాలనా అనుమతిని డీపీఆర్‌కు జత చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. ఇది ప్రాజెక్టు అమలులో కీలకమైన ముందడుగుగా అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీ మెట్రో అనుసంధాన ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.125 కోట్లను విడుదల చేసింది. రవాణా వ్యవస్థ పాతబస్తీ మెట్రోకు 202526 బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించగా అందులో నుంచి మొదటి విడతగా ఈ నిధులను విడుదల చేశారు. ఈ నిధులు పాతబస్తీలో మెట్రో మార్గం పనులను వేగవంతం చేయడానికి సహాయపడతాయి. తద్వారా ఈ ప్రాంత ప్రజల మెట్రో కల సాకారం కానుంది. ఈ రెండు ప్రాజెక్టులు హైదరాబాద్ నగరంలో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే కాకుండా, నగర అభివృద్ధికి కూడా దోహదపడనున్నాయి. ఆమోదం గత ఏడాది అక్టోబరులో చెన్నై మెట్రో ఫేజ్2కు రూ. 63,246 కోట్లు, 2021 ఏప్రిల్‌లో బెంగళూరు మెట్రో ఫేజ్ 2కు రూ. 14,788 కోట్లు, 2024 ఆగస్టులో బెంగళూర్ మెట్రో ఫేజ్3కి రూ. 15,611 కోట్లకు కేంద్రం ఆమోదం తెలిపింది. హైదరాబాద్ మెట్రో ఫేజ్2 కు సంబంధించి గత ఏడాది నవంబర్ 4వ తేదీన కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు సమర్పించింది.



# కుప్పంలో అమానుష ఘటనపై హోంమంత్రి స్పందన

చిత్తూరు జిల్లా కుప్పం మండలం నారాయణపురంలో అప్పు తీర్చలేదన్న కారణంతో ఓ మహిళను చెట్టుకు కట్టేసిన అమానుష ఘటనపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన తన దృష్టికి వచ్చిన వెంటనే ఆమె బాధితురాలితో నేరుగా మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియాలో స్పందన ఈ సంఘటనకు సంబంధించి హోంమంత్రి అనిత సోషల్ మీడియా ద్వారా స్పందించారు. నారాయణపురంలో జరిగిన దారుణం గురించి తెలుసుకున్న వెంటనే, ఆమె బాధితురాలితో వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితురాలి ద్వారా అడిగి తెలుసుకున్నానని తెలిపారు. జరిగిన అన్యాయానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, బాధితురాలికి భరోసా ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. బాధితురాలితో తాను మాట్లాడిన వీడియోను కూడా మంత్రి సోషల్ మీడియాలో పంచుకున్నారు. పోలీసులు, అధికారులకు హోంమంత్రిని ఆదేశాలు ఈ ఘటనపై తక్షణమే చర్యలు చేపట్టాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలుతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. ఘటనపై సమగ్ర నివేదికను వెంటనే తనకు సమర్పించాలని ఎస్పీని ఆదేశించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, బాధితురాలికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని, ఈ అమానుషానికి పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ఎస్పీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు హోంమంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు, వారి ఆత్మగౌరవానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి ఘటనలను ఉపేక్షించేది లేదని ఆమె స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. మహిళల భద్రతపై ప్రభుత్వ దృష్టి మహిళల ఆత్మగౌరవానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని హోంమంత్రి అనిత ప్రకటనలో స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో మహిళల భద్రత, ఆత్మగౌరవానికి అత్యధిక ప్రాధాన్యత. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం." అని అన్నారు. ఈ ఘటనను మానవ హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. బాధితురాలికి న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ధారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం, మహిళల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్న డిమాండ్లు వస్తున్నాయి.



# కేటీఆర్ పై మండిపడ్డ ఆది శ్రీనివాస్

తెలంగాణ రాజకీయాల్లో మరింత వేడెక్కిన విషయం - ఫార్ములా ఈరేసు కేసు! ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన"లొట్టపీసు కేసు" వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ నాయకులు, ముఖ్యంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్‌పై నిప్పులు చెరిగారు.ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు ప్రకారం, తప్పు చేయనప్పుడు అరెస్టుకు ఎందుకు భయపడుతున్నారని ఆయన కేటీఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన గట్టి తీర్పుతో కల్వకుంట్ల కుటుంబం ఫామ్‌హౌస్‌కే పరిమితమైందని, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు కూడా వరుస కేసులతో ప్రజా సేవను పట్టించుకోవడం లేదని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. రాచమర్యాదలు తప్పు చేసినవారికేనా?" ఏసీబీ విచారణకు హాజరై బయటకు వచ్చారు కేటీఆర్ గారు. వెంటనే బాణాసంచాలు కాల్చడం, పూలమాలలు వేసి స్వాగతం పలకడం చూడగానే చలించిపోయాం. ఇది ప్రజాస్వామ్యానికి కళంకం. తప్పు చేసిన వారికి రాచమర్యాదలు ఎందుకు? ఇది చట్టాలమీద గౌరవం లేకపోవడం మాత్రమే కాదు, ప్రజలను మూర్ఖులుగా భావించే ధోరణి. ప్రజలు ఇప్పుడు విజ్ఞత కలిగినవారు. మీ కుట్రల్ని తేలికగా పసిగట్టగలుగుతున్నారు.' అరెస్ట్ చేయనందుకే ఈ సంబరాలు చేసుకుంటున్నారా?" అని నిలదీశారు. తప్పు చేసిన వారికి రాచమర్యాదలు దక్కుతున్నాయని, రాచమర్యాదలు దక్కుతున్నాయనిబావ, బావమరుదులు ఆలింగనాలు చేసుకుంటున్నారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మేకపోతు గాంభీర్యం, లోపల వణుకు" ఫార్ములా ఈరేసు కేసును తేలిక చేసి మాట్లాడిన కేటీఆర్, పైకి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ, లోపల మాత్రం భయంతో వణికిపోతున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇది రాజ్యాంగ పరిరక్షణ వ్యవస్థను నమ్మని మనస్తత్వానికి నిదర్శనం.



# పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

తెలంగాణ హైకోర్టు మరోసారి సివిల్ వివాదాల్లో పోలీసుల అనవసర జోక్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సివిల్ సమస్యల్లో పోలీసుల జోక్యం పూర్తిగా చట్ట విరుద్ధమని, ఇదొక దురాచారంగా మారిందని పేర్కొంటూ, గతంలో ఎన్నిసార్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా పోలీసులు తమ వైఖరిని మార్చుకోవడం లేదని వ్యాఖ్యానించింది. హైకోర్టులో దాఖలవుతున్న పిటిషన్లలో 30 పిటిషన్లు దాఖలవుతుంటే వాటిలో 25 సివిల్ వివాదాల్లో ఎక్కువ భాగం పోలీసుల జోక్యానికి సంబంధించినవేనని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైదరాబాద్ బార్కాస్‌కు చెందిన మొహిసిన్ బఫానా దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ టి. వినోద్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. బార్కాస్‌లోని 256 గజాల ఇంటి స్థలానికి సంబంధించి సివిల్ కోర్టులో ఉన్న దావాను ఉపసంహరించుకోవాలని పోలీసులు తమను బెదిరిస్తున్నారని పిటిషనర్ ఆరోపించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి పోలీసుల తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సివిల్ కోర్టుల్లో ఉన్న వివాదాల్లో మీరెందుకు జోక్యం చేసుకుంటున్నారు? శాంతిభ భద్రతలకంటే సివిల్ విషయాల్లోనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు ఎందుకు? హైకోర్టులో ఉన్న పిటిషన్‌ను వెనక్కి తీసుకోమని చెప్పడానికి మీరెవరు? ఎన్ని సార్లు చెప్పినా మీరు మారరా ? ఎండలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారికి పోలీస్ స్టేషన్లో కనీసం మంచి నీళ్ళు కూడా ఇవ్వరు, స్టేషనరీ కూడా ఫిర్యాదుదారుడే తెచ్చుకోవాలని చెప్తున్నారు? అన్ని పనులను మీరే చేస్తే మంచిది. కోర్టులపై భారం కూడా అని పోలీసులపై హైకోర్టు మండిపడింది.ఈ కేసులో పిటిషనర్ వినిపిస్తూ మొహిసిన్ సోదరుడు సలాం బిన్ సయీద్ బఫానా ఒత్తిడితో పోలీసులు తమ క్లయింట్‌ను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.

# ఏపీలో ఆర్బీఐ కార్యాలయం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ లో ఆర్బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ప్రాంతీయ కార్యాలయం ఎట్టకేలకు విజయవాడలో ప్రారంభమైంది. రాష్ట్రంలో బ్యాంకింగ్ సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ కార్యాలయం కీలకంగా నిలవనుంది. విజయవాడ నగరంలోని మహాత్మాగాంధీ రోడ్డుపై ఉన్న స్టాలిన్ సెంట్రల్ భవన్‌లో ఆర్బీఐ కార్యాలయాన్ని ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ టి. రబిశంకర్ ప్రారంభించారు.ఈ ఆర్బీఐ కార్యాలయంలో రీజినల్ డైరెక్టర్ అట్టా ఒమర్ బషీర్ నేతృత్వంలో కార్యకలాపాలు మొదలయ్యాయి. అయితే హైదరాబాద్‌లోని ఆర్బీఐ కార్యాలయం ఏపీకి సంబంధించిన కరెన్సీ నిర్వహణ కొనసాగుతుంది. విజయవాడలో ఏర్పాటైన కార్యాలయం నుంచి ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్, ఫారిన్ ఎక్స్ఛేంజ్ డిపార్ట్‌మెంట్, ఆడిట్ బడ్జెట్ అండ్ కంట్రోల్ సెల్, సెంట్రలైజ్డ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, ప్రొటోకాల్ అండ్ సెక్యూరిటీ ఎస్టాబ్లిష్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి విభాగాలు పని చేస్తాయి. అత్యాధునిక సమావేశ ఈ కార్యాలయం రాష్ట్రం లో ప్రారంభం కావడం వల్ల రాష్ట్రానికి, ముఖ్యంగా ఆర్థిక రంగానికి ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.ఈ మేరకు విభాగాలవారీగా కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించారు. మరోవైపు రెండస్తుల్లో ఉన్న ఈ ఆర్బీఐ కార్యాలయంలో ఉన్న ఛాంబర్లకు వినూత్నంగా, రాష్ట్రంలో ప్రవహిస్తున్న నదుల పేర్లను పెట్టారు. ఒక ఛాంబర్‌కు గోదావరి, మరో ఛాంబర్‌కు తుంగభద్ర పేరు పెట్టారు. అలాగే అత్యాధునిక సమావేశ మందిరాన్ని కూడా కార్యాలయంలో ఏర్పాటు చేశారు. గత 11 ఏళ్లుగా ఆర్బీఐ కార్యాలయం ఏర్పాటు అంశంపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలో తెలియక గందరగోళం కొనసాగింది. చివరికి విజయవాడలో ఏర్పాటు చేశారు.నిర్మాణానికి స్థలం రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కొత్తగా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం అనివార్యమైంది. ఈ మేరకు ఆర్బీఐ ఏపీ ప్రభుత్వాన్ని సంప్రదించింది. గతంలో ఈ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని, అమరావతి లో కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని అప్పటి టీడీపీ ప్రభుత్వం చెప్పింది. గత ప్రభుత్వ హయాంలో ఆర్బీఐను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు కూడా వచ్చాయి.అయితే దీనిపై క్లారిటీ రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఆర్బీఐ కార్యాలయం ఏర్పాటు తెరపైకి రాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో, ఆర్బీఐతో సంప్రదింపులు జరిపారు. చివరికి విజయవాడలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.




## సముద్రంలోకి వృథాగా వెళ్లే నీటినే వాడుకుంటాం

పోలవరంబనకచెర్ల ప్రాజెక్ట్ రాయలసీమ ప్రాంతానికి నిత్య సాగునీరు అందించాలనే లక్ష్యంతో రూపొందించబడినదని ఆంధ్రప్రదేశ్ జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సముద్రంలోకి వృథాగా వెళ్లిపోతున్న గోదావరి జలాలను ఈ ప్రాజెక్టు ద్వారా వినియోగించి కరవు తీవ్రతను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తోందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరుగదని, పూర్తిగా అదనపు నీటి వినియోగమే జరుగు తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఘాటుగా స్పందించిన నిమ్మల ఈ సందర్భంగా మంత్రి నిమ్మల తెలంగాణలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం అనుమతులు లేకుండానే కాళేశ్వరం, సీతారామ వంటి ప్రాజెక్టులను నిర్మించిన వాస్తవాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ అనుమతులు లేకుండానే నిర్మించబడ్డాయని, వాటి వల్ల ఆంధ్ర ప్రదేశ్‌కు నష్టం జరిగిందన్న ఆరోపణలు ఉన్నా తాము ఎప్పటికీ తెలం గాణ ప్రాజెక్టులను అడ్డు కునే ధోర ణిలో లేమన్నారు. ఒకరిపై ఆరోపణలు చేయడం కంటే ప్రజలకు మేలు చేసే దిశగా ప్రాజెక్టులను నెరవేర్చడం ముఖ్యమని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతపై కేంద్రానికి నివేదిక రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి పూర్తి మద్దతు తీసుకునే ఇప్పటికే కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖకు అన్ని వివరాలతో నివేదికలు పంపించినట్లు మంత్రి వెల్లడించారు.




# జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్‌ను చూసి షాకైన అసదుద్దీన్ ఒవైసీ



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దీనికి కారణం మైనారిటీల తరపున బలమైన గొంతుకగా పేరుగాంచిన ఏఐఎంఐఎం (ఆల్ ఇండియా మజ్లిస్‌ఎఇత్తెహాదుల్ ముస్లిమీన్) అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఒక బహిరంగ సభలో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పేరును ప్రస్తావించడం. కర్నూలు జిల్లా ఆదోనిలో వక్ఫ్ బోర్డు, వక్ఫ్ భూములు, వక్ఫ్ చట్టంపై నిర్వహించిన ఒక భారీ సభలో ఒవైసీ ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఆయన కుమారుడు నారా లోకేష్ రాజకీయాలపై విమర్శలు గుప్పించారు. తన ప్రసంగంలో భాగంగా,"లోకేష్ జీవితాన్ని ఎందుకు నాశనం చేస్తున్నారు, ఎలాగూ మీరు జూనియర్ ఎన్టీఆర్‌ను రానివ్వరు?" అని ఒవైసీ ప్రశ్నించారు. ఈ ఒక్క ప్రశ్నతోనే సభలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున కేకలు, హర్షధ్వానాలు వినిపించాయి. ఈ ఊహించని స్పందనకు ఒవైసీ సైతం ఆశ్చర్యపోయారు. జూనియర్ ఎన్టీఆర్‌కు ఇంతటి ప్రజాదరణ ఉందా, తనకు తెలియదని ఆయన వ్యాఖ్యానించారు. టీడీపీ పగ్గాలు ఎన్టీఆర్ చేపట్టే ఛాన్స్ ఉందా? అది జరుగుతుందా? అని అక్కడున్న ప్రజలను సైతం ప్రశ్నించారు. ఈ సంఘటన తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ ఎంపీగా, ఎంఐఎం అధినేతగా ఒవైసీని చాలా మంది రాజకీయ నిపుణులు ముస్లిం, మైనారిటీలకు ప్రతినిధిగా భావిస్తారు. మరి అలాంటి నాయకుడు ప్రసంగించిన సభలో ఎన్టీఆర్ ప్రస్తావన రావడం, దానికి ప్రజల నుండి అంతటి స్పందన రావడం నిజంగా విశేషం. ఎన్టీఆర్ క్రేజ్, రాజకీయ సమీకరణాలు: ఒవైసీ మాటల్లోని అంతరార్థం! వక్ఫ్ బోర్డు, వక్ఫ్ భూములు, వక్ఫ్ చట్టంపై ఎంఐఎం కర్నూలులోని ఆధోనిలో ఒక సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఒవైసీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ ఎంతో తనకు ఎంతో గౌరవమని, తనకు చాలా మంది సన్నిహితులు ఆ పార్టీలో ఉన్నారని అసదుద్దీన్ అన్నారు. అయితే టీడీపీ బాధ్యతల నుంచి చంద్రబాబు తప్పుకుని, యువనేత నారా లోకేష్‌కు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. తన కుమారుడు లోకేష్ రాజకీయ జీవితాన్ని చంద్రబాబు నాశనం చేస్తున్నారని, దయచేసి తాను చేసే సూచనను పాటించాలంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. లోకేష్ జీవితాన్ని ఎందుకు నాశనం చేస్తున్నారు, ఎలాగూ మీరు జూనియర్ ఎన్టీఆర్‌ను రానివ్వరు?" అని అన్నారు. అలా జూనియర్ ఎన్టీఆర్ పేరు ఎత్తడంతోనే అక్కడున్న వారు గట్టిగా అరవడంతో అసదుద్దీన్ షాకయ్యారు. జూనియర్ ఎన్టీఆర్‌కు అంత పాపులారిటీ ఉందా, నాకు తెలియదని వ్యాఖ్యానించారు. టీడీపీ పగ్గాలు ఎన్టీఆర్ చేపట్టే ఛాన్స్ ఉందా? అది జరుగుతుందా? అని ఆయన అక్కడున్న వారికి కూడా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త కోణం? జూనియర్ ఎన్టీఆర్ పేరు ప్రస్తావన, దానికి ప్రజల నుండి వచ్చిన స్పందన కేవలం ఆదోని సభకే పరిమితం కాలేదు. ఇది సోషల్ మీడియాలోనూ, రాజకీయ చర్చల్లోనూ పెద్ద ఎత్తున వైరల్ అయింది. ఎన్టీఆర్ అభిమానులు ఈ సంఘటనను స్వాగతిస్తూ, ఆయనకున్న ప్రజాదరణకు ఇది నిదర్శనమని పేర్కొంటున్నారు. టీడీపీలో ఒక వర్గం నాయకులు కూడా లోలోపల ఎన్టీఆర్ నాయకత్వంపై ఆశలు పెట్టుకున్నారని, ఈ సంఘటన వారి ఆశలను మరింత బలపరిచిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా టీడీపీలో భవిష్యత్ రాజకీయ చూపుతుందో చూడాలి. లోకేష్‌ను కాదని ఎన్టీఆర్‌కు టీడీపీ పగ్గాలు అప్పగిస్తారా? అలా అప్పగిస్తే అది ఏ విధంగా జరుగుతుంది? వంటి ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఒవైసీ వంటి ఒక ముస్లిం నాయకుడు ఎన్టీఆర్ పేరును ప్రస్తావించడం, దానికి ముస్లిం మైనారిటీల సభలోనూ అంతటి స్పందన రావడం ఎన్టీఆర్‌కు కులం, మతం, ప్రాంతం అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజల్లో ఉన్న ఆదరణను స్పష్టం చేస్తుంది.

# ఏడు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ




తెలంగాణనికి కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు,రాష్ట్రంలో కొత్తగా ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను నెలకొల్పేందుకు అధికారిక ఆమోదం తెలిపింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా కేంద్రం అనుమతి ఇచ్చినప్పటికీ, తాజాగా పూర్తిస్థాయి ఆమోదంతో కూడిన ఉత్తర్వులను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.ఈ పాఠశాలల్లో జూలై 14వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు కేంద్రం అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రతి జిల్లాలో ఓ నవోదయ విద్యాలయాను ఏర్పాటు చేయడానికి ముమ్మరంగా ప్రయత్నాలు సాగిస్తామంటూ గతంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగా కేంద్రాన్ని ఒప్పించి ఏడు పాఠశాలలను రాష్ట్రానికి మంజూరు చేయించుకుంది.ప్రస్తుతం తెలంగాణలో కరీంనగర్, కుమురంభీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ, కామారెడ్డి, వరంగల్, రంగారెడ్డి, సిద్దిపేట, ఖమ్మం జిల్లాల్లో తొమ్మిది నవోదయ విద్యాలయాలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. కొత్తగా మంజూరైన ఏడు విద్యాలయాలతో కలిపి, రాష్ట్రంలో మొత్తం రివిజుల సంఖ్య 16కి చేరుకోనుంది. ఇది గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయడంలో ఒక పెద్ద ముందడుగు. విద్యార్థుల ఎంపిక భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్ నగర్, మేడ్చల్‌మల్కాజిగిరి, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఇవి ఏర్పాటు కానున్నాయి. ప్రతీ పాఠశాల రెసిడెన్షియల్ సౌకర్యంతో ఉంటుంది. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ఎంపిక చేయడానికి ప్రత్యేకంగా ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. కొత్తగా మంజూరైన ఏడు నవోదయ విద్యాలయాలపై విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ టీ గోపాల్ కృష్ణ, నవోదయ విద్యాలయ సమితి రీజినల్ అసిస్టెంట్ కమిషనర్లు, పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ఇందులో పాల్గొన్నారు. ప్రాధాన్యత ఆయా పాఠశాల భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని యోగితా రాణా ఆదేశించారు. సిబ్బంది నియామకాలు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. విద్యా ప్రణాళికలను రూపొందించాలని, జిల్లా అధికార యంత్రాంగంతో సమన్వయంతో తరగతులు ప్రారంభం అయ్యే నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.పాఠశాలలు షెడ్యూల్ ప్రకారం ఎంపిక చేసిన విద్యార్థులకు పూర్తిగా రెసిడెన్షియల్ విద్య ను అందిస్తామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు.ఈ నూతన విద్యాలయాల ఏర్పాటుకు 2024 నుంచి 2029 మధ్య కాలంలో దాదాపు రూ.2,359 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయబడింది. ఇందులో మూలధన వ్యయం రూ.1,944 కోట్లు కాగా నిర్వహణ ఖర్చులు రూ.415 కోట్లుగా లెక్కించారు. ఈ భారీ పెట్టుబడి కేంద్ర ప్రభుత్వం విద్యా రంగం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తుంది. నవోదయ విద్యాలయాల విశిష్టత జవహర్ నవోదయ విద్యాలయాలు తమ విశిష్టమైన విద్యావిధానానికి ప్రసిద్ధి చెందాయి. ఇవి పూర్తిస్థాయి రెసిడెన్షియల్ (ఆశ్రమ) పాఠశాలలు. ఇక్కడ బాలబాలికలకు ఉచిత విద్య, హాస్టల్ వసతి కల్పిస్తారు. అకడమిక్ పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన అనేక అంశాలపై దృష్టి సారిస్తారు. దేశభక్తి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ, చిత్రలేఖనం (ఆర్ట్ అండ్ క్రాఫ్ట్) వంటి అంశాలపై కూడా శిక్షణను అందిస్తారు. ఇది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో సహాయపడుతుంది.

# మోదీని చంపేయాలి అంటూ ఖలిస్థానీల నినాదాలు



ప్రధాని నరేంద్ర మోదీ కెనడా పర్యటన నేపథ్యంలో, అక్కడి ఖలిస్థానీ గ్రూపులు తీవ్ర ఆందోళనలకు దిగాయి. ఆల్బర్టా రాష్ట్రంలోని కాల్గరీ నగరంలో ఖలిస్థానీలు భారీ కాన్వాయ్ ర్యాలీ నిర్వహించి మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోదీని చంపేయాలి" అంటూ చేసిన నినాదాలు తీవ్ర దుమారం రేపాయి. ఇది భారతదేశపు ప్రధానిని లక్ష్యంగా చేసిన తీవ్ర మౌఖిక దాడిగా భావించబడుతోంది. దిష్టిబొమ్మకు చెప్పుల దండ ఆందోళన సమయంలో ఖలిస్థానీ గ్రూపులు మోదీ దిష్టిబొమ్మను ఏర్పాటు చేసి దానిపై చెప్పుల దండ వేసి అవమానపర్చే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమానికి ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మద్దతిచ్చిన సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ నిధులు సమకూర్చినట్లు సమాచారం. పన్నూ ఇప్పటికే భారత్‌కు వ్యతిరేకంగా అనేక మార్లు తీవ్ర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిగా ప్రసిద్ధి. సిక్కు సంఘాల ఖండన ఖలిస్థానీ గ్రూపుల ఈ విధమైన చర్యలను పలు ప్రామాణిక సిక్కు సంఘాలు తీవ్రంగా ఖండించాయి. మోదీని లక్ష్యంగా చేసిన ఈ రకమైన వ్యాఖ్యలు, ప్రదర్శనలు సిక్కు సంప్రదాయాలకు, సామాజిక శాంతికి విరుద్ధమని అభిప్రాయపడ్డాయి. కెనడా ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా స్పందించి, దేశంలో చట్టవ్యవస్థను కాపాడే చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్‌లు పెరుగుతున్నాయి.

# చైనా అణ్వాయుధాల ఉత్పత్తి వేగం పెరుగుతుంది

పొరుగు దేశాలతో నిత్యం కయ్యానికి కాలుదువ్వే చైనా తన ఆయుధ సంపత్తిని వేగంగా పెంచుకుంటోంది. ప్రపంచంలోనే ఏ దేశం ఉత్పత్తి చేయనంతగా వేగంగా అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తోంది. స్వీడన్ కు చెందిన స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సిప్రీ నివేదిక చైనా ఆయుధాలపై కీలక విషయాలు వెల్లడించింది. 2023 నుంచి ఏటా 100 చొప్పున న్యూక్లియర్ వార్‌హెడ్‌లను డ్రాగన్ తయారు చేస్తున్నట్టు తెలిపింది. వచ్చే పదేళ్లలో రష్యా, అమెరికాకు చేరువయ్యేలా వార్‌హెడ్‌లను చైనా రూపొందిస్తున్నట్టు అంచనా వేసింది. ప్రస్తుతం చైనా వద్ద ఉన్న న్యూక్లియర్ ఆయుధాలు ప్రస్తుతం చైనా వద్ద 600 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉన్నట్టు సిప్రీ నివేదిక వెల్లడించింది. రాబోయే పదేళ్లలో ఈ సంఖ్య భారీగా పెరగొచ్చని అంచనా వేసింది. పెద్ద ఎత్తున న్యూక్లియర్ వార్‌హెడ్‌లను చైనా తయారు చేస్తున్నప్పటికీ అమెరికా, రష్యా వద్ద ఉన్న వార్‌హెడ్‌లకు చాలా దూరంలో ఉంటుందని సిప్రీ నివేదిక పేర్కొంది. జిన్‌పింగ్ లక్ష్యంతో పెరుగుతున్న మిలిటరీ శక్తి సిప్రీ నివేదికపై వ్యాఖ్యానించేందుకు చైనా నిరాకరించింది. సాధారణ స్థాయిలోనే న్యూక్లియర్ వార్‌హెడ్‌లను తయారు చేస్తున్నామని చెప్పే ప్రయత్నం చేసింది. చైనా జాతీయ భద్రతకు అవసరమైన సంఖ్యలోనే వార్‌హెడ్‌లను రూపొందిస్తున్నట్టు పేర్కొంది. మొదట అణ్వాయుధాలను ప్రయోగించకూడదనే విధానాన్ని చైనా కచ్చితంగా పాటిస్తుందని తెలిపింది. అణ్వాయుధాలు లేని దేశాలపై ప్రయోగిస్తామని బెదిరించమని వెల్లడించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 21వ శతాబ్దం మధ్య నాటికి చైనాను ప్రపంచ స్థాయి సైనిక శక్తిగా మార్చాలనే లక్ష్యం నిర్ణయించారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా అణ్వాయుధాల ఉత్పత్తిని వేగవంతం చేస్తున్నారు. పాకిస్థాన్ కూడా ముందుకు ఈ శతాబ్దం మధ్య నాటికి చైనాను ప్రపంచస్థాయి మిలిటరీ శక్తిగా మార్చాలన్న అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపు నేపథ్యంలో




న్యూక్లియర్ వార్‌హెడ్‌ల సంఖ్యను డ్రాగన్ పెంచుతున్నట్టు తెలుస్తోంది. చైనాతో పాటే పాకిస్థాన్ కూడా పెద్ద ఎత్తున వార్‌హెడ్‌లను తయారు చేస్తున్నట్టు సిప్రీ నివేదిక ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం రష్యా వద్ద 4,309 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, అమెరికా వద్ద 3,700 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉన్నాయి. నివేదిక ప్రకారం, చైనా మాత్రమే కాకుండా పాకిస్థాన్ కూడా పెద్ద ఎత్తున న్యూక్లియర్ వార్‌హెడ్‌లను తయారు చేస్తోంది.

# స్టాక్ మార్కెట్లు ఫ్లాట్‌గా ప్రారంభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు కాస్త అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సూచీలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. తొలుత స్వల్ప లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టిన స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల పరిస్థితి ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 190 పాయింట్ల నష్టంతో 81,599 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో 24,873 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్‌ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్‌ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టీ, ఎంఅండ్‌ఎం షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73.44 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,399 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లు – మిశ్రమ ట్రెండ్ అమెరికా మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. నాస్‌డాక్ 1.52 శాతం, ఎస్ అండ్ పీ 500.. 0.94 శాతం, డోజోన్స్ 0.75 శాతం లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. జపాన్ నిక్కీ 0.50 శాతం లాభంతో ట్రేడవుతుండగా.. హాంగ్‌సెంగ్ 0.25 శాతం, షాంఘై 0.21 శాతం, ఆస్ట్రేలియన్ ఏఎస్‌ఎక్స్ 0.22 శాతం నష్టంతో ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.2,539 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు నికరంగా రూ.5,781 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.




# అడిగిన వాడే నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ - ఆర్ నారాయణమూర్తి



హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద జరిగిన మహాధర్నాలో సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అడిగిన వాడిని నక్సలైట్ అంటూ, అడగని వాడిని ఆల్ రైట్‌గా చూస్తున్న తీరు ప్రమాదకరమని ఆయన అన్నారు. అటవీ సంపదను అంబానీ, అదానీలకు అప్పగించేందుకే మావోయిస్టులను చంపడం జరుగుతోందినని ఆరోపించారు. నిజమైన శత్రువు మావోలు కాదని, దేశాన్ని దోచే వ్యాపార వర్గాలు, అధికారులకే అణిచివేత జరగాలన్నారు. ఆపరేషన్ కగార్ పై కోదండరామ్ విమర్శలుమహాధర్నాలో మార్క్సిస్టు విధానాలు కాదు, మానవత్వం అవసరమని వ్యాఖ్యానించినవారిలో లీలిది కోదండరామ్ ఒకరు. ప్రత్యేకించి "ఆపరేషన్ కగార్" పేరిట జరుగుతున్న యాంత్రిక దాడుల్లో ఎక్కువగా ఆదివాసీలే ప్రాణాలు కోల్పోతున్నారన్న వాస్తవాన్ని ఆయన ప్రస్తావించారు. మావోయిస్టులతో చర్చలు జరిపే మార్గాన్ని అన్వేషించాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. జంగిల్ ప్రాంతాల్లో నివసించే ప్రజలను బెదిరించకుండా, వారి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉండాలిఈ మహాధర్నా ద్వారా ప్రతిపాదితంగా వచ్చిన సందేశం ఒక్కటే – ప్రజలు ప్రశ్నించే హక్కును ప్రభుత్వాలు గౌరవించాలి. అడిగినవారిని దేశ ద్రోహులుగా ముద్రవేసే ధోరణి అన్యాయమని ఆర్ నారాయణమూర్తి స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను విమర్శించడమంటే నక్సలిజం కాదని, ఇది ప్రజాస్వామ్య తత్వానికి భంగం కలిగించడమేనని అన్నారు. అటవీ హక్కులను కాపాడుకునేందుకు నిరక్ష్యం చేయడం అనాగరికమైన చర్యగా వర్ణించారు.

# ఇంటెల్ లో భారీగా లేఆఫ్స్




ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగం మళ్లీ ఊహించని దిశగా వెళ్లుతోంది. కోవిడ్ తర్వాత ప్రారంభమైన ఆర్థిక మాంద్యం ప్రభావాలు ఇంకా విడిపోలేదు. భారీగా ఉద్యోగ నియామకాలు చేసిన కంపెనీలు ఇప్పుడు ఆగమాగం చేస్తున్నాయి. గడచిన రెండు సంవత్సరాలుగా టెక్ దిగ్గజాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలని ఉద్యోగులను వరుసగా తొలగిస్తున్నాయి. ఇందులో తాజా పేరుగా ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఇంటెల్ కూడా చేరింది. జూలైలో లేఆఫ్స్‌కు ఇంటెల్ సన్నాహాలు తాజా సమాచారం ప్రకారం, జూలై మధ్యలో ఉద్యోగాలను తొలగించే ప్రక్రియను ప్రారంభించడానికి ఇంటెల్ సన్నాహాలు చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు ఉద్యోగులకు ఇప్పటికే మెయిల్ పంపినట్లుగా తెలుస్తోంది. కాగా ఇటీవల కొత్తగా నియమితులైన దినివీ లిప్‌బు టాన్ మొదటిసారిగా ఈ తొలగింపులను చేపడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఎంత మంది ఉద్యోగులపై ప్రభావం? ఇప్పటివరకు ఎంత మంది ఉద్యోగులను తొలగించబోతున్నారు, ఎలాంటి విభాగాలపై ఇది ప్రభావం చూపుతుందన్న దానిపై స్పష్టత లేదు. ది ఒరెగానియన్/ఒరెగాన్‌లైవ్ కథనం ప్రకారం ఇంటెల్ కంపెనీ జూలై నెల మధ్యలో ఉద్యోగుల తొలగింపులను ప్రారంభించాలని ప్లాన్ చేస్తోందని, ఈ ప్రక్రియ ఈ నెలాఖరు నాటికి ముగిసే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఈ తొలగింపులు ఎంతమంది ఉద్యోగులను ప్రభావితం చేస్తాయనే దానిపై ఇంకా ఎటువంటి స్పష్టత లేదు. ఏయే ప్రాంతాల్లో ఉద్యోగ తొలగింపులు ఉంటాయనే దానిపై కూడా అధికారిక సమాచారం లేదు. అయితే తొలగింపులు మాత్రం జరుగుతాయని తెలుస్తోంది. కంపెనీ బలోపేతంలో భాగంగానే ఈ తొలగింపులు జరుగుతున్నాయని తెలుస్తోంది. కష్టమర్ల అవసరాలను తీర్చడమే మా లక్ష్యమని ఇంటెల్ కూడా ఓ బహిరంగ ప్రకటనలో తెలిపింది. టెక్ రంగం సంక్షోభంలో – గణాంకాలు భయానకంగా గత కొద్ది నెలల్లో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ సంస్థలు కూడా పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించాయి. గణాంకాల ప్రకారం.. 2025లో 61,220 మందికి పైగా టెక్ ఉద్యోగులు ఇప్పటికే తమ ఉద్యోగాలను కోల్పోయారు.

# ఆత్మహత్య కు పాల్పడిన ప్రేయసిని పెళ్లాడిన యువకుడు

ఆ యువకుడు, యువతి చాలా కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఒకరంటే ఒకరికి ప్రాణం అన్నట్టుగా మమేకమయ్యారు. తమ ప్రేమను వివాహ బంధంగా మలచుకోవాలనే ఆశతో ఇరువురు కుటుంబసభ్యులను ఒప్పించుకున్నారు. పెద్దల అంగీకారంతో పెళ్లికి సన్నాహాలు కూడా మొదలయ్యాయి. కానీ ఇంతలో అనుకోని సంఘటన చోటు చేసుకుంది. అనుకోకుండా, వారి మధ్య జరిగిన ఒక చిన్నపాటి గొడవ అయ్యింది. ఈ నేపథ్యంలోనే, తట్టుకోలేకపోయిన ఆ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఇది తెలుసుకున్న ఆ యువకుడు శోకసంద్రంలో మునిగిపోయాడు. ప్రేమించిన అమ్మాయి ప్రాణాలు కోల్పోయినా ఆమెను భార్యగా అంగీకరించి చివరి క్షణాల్లో ఆమెకు పెళ్లి తంతు జరిపించి చితిపై పంపిన సంఘటన ప్రతి ఒక్కరి మనసును కలచివేసేలా చేసింది. పెళ్లికి ముహూర్తాలుఈ విషాదం ఎక్కడ జరిగిందంటే, ఉత్తర ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాకు చెందిన 23 ఏళ్ల ప్రియాంక మదేశియా 29 ఏళ్ల సన్నీ మదేశియా గత మూడేళ్లుగా గాఢంగా ప్రేమించుకుంటున్నారు. అయితే ఎలాగైనా సరే పెళ్లి కూడా చేసుకోవాలని నిర్ణయించుకున్న వీళ్లు ఇరుకుటుంబాలను ఒప్పించారు. పెళ్లికి ముహూర్తాలు కూడా పెట్టించుకున్నారు. అయితే నవంబర్ 29వ తేదీనే వీరిద్దరి వివాహానికి ముహూర్తం ఖరారు అయింది. మరికొన్ని రోజుల్లోనే ఒక్కటవుతున్నామన్న ఆశతో తెగ సంబుర పడిపోయిన వీరి మధ్య చిన్న సమస్య వచ్చింది. ఒకరినొకరు మాట అనుకున్నారు. ఈమాత్రం దానికి ప్రియాంక మదేశియా కఠిన నిర్ణయం తీసుకుంది. ప్రియుడితో చిన్న గొడవను కూడా జీర్ణించుకోలేకపోయిన ఆమె ప్రాణాలు తీసుకుంది. ఇంట్లోనే ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.

# యుద్ధంలోకి అమెరికా?



ఇజ్రాయెల్ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, అమెరికా ఈ యుద్ధంలో చేరే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా కు చెందిన పదుల సంఖ్యలో యుద్ధవిమానాలు మిడిల్ ఈస్ట్ వైపుగా తరలిస్తున్నట్టు సామాజిక మాధ్యమాల్లో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. యుద్ధానికి మద్దతుగా అమెరికా రంగంలోకి దిగుతుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇజ్రాయెల్‌కు మరింత బలాన్నిచ్చే పరిణామంగా అభివర్ణిస్తున్నారు విశ్లేషకులు. ట్రంప్ వ్యాఖ్యలు చర్చనీయాంశం ఈ నేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు యుద్ధంలో అమెరికా పాత్రపై మరింత ఆసక్తి రేపుతున్నాయి. అమెరికా ఎంబసీ ఇజ్రాయెల్లో నిన్నటి దాడుల్లో ధ్వంసమైనట్లు వార్తలు రావడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ట్రంప్ ఈ దాడులపై తీవ్రమైన స్పందన వ్యక్తం చేయడంతో, బైడెన్ ప్రభుత్వం కూడా తీవ్రమైన చర్యలు తీసుకునే అవకాశముందని అంతర్జాతీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు మద్దతుగా యెమెన్ ఇరాన్ వైపు నుంచి కూడా కదలికలు మొదలయ్యాయి. యెమెన్ ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ప్రకటించింది. ఈ పరిణామాలు మిడిల్ ఈస్ట్‌లో పెద్ద స్థాయిలో యుద్ధాన్ని తెరపైకి తీసుకురావచ్చన్న ఆందోళనలకు కారణమవుతున్నాయి. ఇరాన్ మిత్ర దేశాల మద్దతుతో యుద్ధాన్ని విస్తృతంగా చెల్లాచెదురుగా మలచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేస్తుందన్న దానిపై అంతర్జాతీయంగా ఉత్కంఠ నెలకొంది.

# వెంటనే టెహ్రాన్ ఖాళీ చేయండి - ట్రంప్



ఇరాన్ అణ్వాయుధ అభివృద్ధిపై మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘాటుగా స్పందించారు. తాజాగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు చేసిన ట్రంప్, టెహ్రాన్‌లో ఉన్న ప్రజలంతా తక్షణమే నగరాన్ని ఖాళీ చేయాలని సూచించారు. ఇరాన్ డీల్‌పై వారు సంతకం చేయాల్సిందే. నేను అప్పుడే వారిని హెచ్చరించాను. వారు నా మాట వినలేకపోయారు. ఇప్పుడు దాని మూలంగా ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అణ్వాయుధాలపై అభియోగాలు ట్రంప్ వ్యాఖ్యల ప్రకారం, ఇరాన్ అణ్వాయుధాలను సేకరించలేదని తాను ఇప్పటికే అనేకసార్లు స్పష్టంగా చెప్పానని అన్నారు. అయినా ఇరాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతుండడం, అణు కార్యక్రమాలను కొనసాగిస్తుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన మాటల్లో దాగున్న అర్థం ప్రకారం, అమెరికా చర్యలు తీసుకునే అవకాశాన్ని ఉద్దేశపూర్వకంగా పేర్కొన్నట్టుఅనిపిస్తోంది. ప్రపంచం ఉలిక్కిపడేలా ట్రంప్ వ్యాఖ్యలు టెహ్రాన్ నగరాన్ని ఖాళీ చేయాలన్న ట్రంప్ పిలుపు ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఇప్పటికే ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ, ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు మరింత దూకుడుగా మారే సంకేతాలుగా భావిస్తున్నారు. అమెరికా అధికారికంగాఎలాంటి చర్యలు తీసుకుంటుందనే విషయంలో స్పష్టత రానప్పటికీ, ట్రంప్ వ్యాఖ్యలతో మిడిల్ ఈస్ట్ లో భయంకర పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

# 5.6 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు!




దేశంలో నిరుద్యోగిత రేటు గత నెలలో 5.6 శాతానికి చేరింది. ఏప్రిల్‌లో ఇది 5.1 శాతంగా నమోదైందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మహిళల్లో నిరుద్యోగిత రేటు మేలో 5.8 శాతంగా నమోదైంది. 1529 ఏళ్ల వయసు కలిగిన గ్రూపులో నిరుద్యోగిత రేటు ఏప్రిల్‌లో 13.8 కాగా, మేలో 15 శాతానికి చేరింది. పట్టణ ప్రాంతాల్లో 17.2 నుంచి 17.9 శాతానికి, గ్రామీణ ప్రాంతాల్లో 12.3 నుంచి 13.7 శాతానికి పెరిగింది. వ్యవసాయ రంగంలో ఉపాధి తగ్గుదల గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక రంగం (వ్యవసాయం)లో ఉపాధి ఏప్రిల్‌లో 45.9 ఉండగా, మేలో 43.5 శాతానికి తగ్గింది. రబీ సీజన్ ముగియడంతో వ్యవసాయ కార్యకలాపాలు నెమ్మదించి గ్రామీణ ప్రాంతాల్లోని పురుషులు, మహిళలకు ఉపాధి తగ్గింది. 15 29 ఏళ్ల యువతుల్లో (గ్రామీణ+పట్టణ) నిరుద్యోగిత రేటు ఏప్రిల్‌లో 14.4 కాగా, మేలో 16.3 శాతానికి పెరిగింది. నగరాల్లో నిరుద్యోగిత రేటు ఏప్రిల్‌లో 23.7 కాగా, మేలో 24.7 శాతానికి, గ్రామాల్లో 10.7 నుంచి 13 శాతానికి పెరిగింది. నిరుద్యోగితపెరిగినకారణాలురబీ సీజన్ ముగియడం – వ్యవసాయ రంగం మందగించడంతో ఉపాధి తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి నష్టాలు – ముఖ్యంగా మహిళలు, యువతలో ప్రభావం ఎక్కువ. పట్టణాలలో పెరిగిన పోటీ – ఉద్యోగాల కొరత, కొత్త అవకాశాల లోపం. దేశంలోని నిరుద్యోగిత స్థాయిలో నెలనెలకు పెరుగుదల ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా యువత, మహిళలు, గ్రామీణ ప్రజలు తీవ్రంగా ప్రభావిత మవుతున్నారు. ఇది మానవ వనరుల వినియోగంపై, ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

# మాటలకందని వేదనతో తెహ్రాన్‌ను వీడుతున్న ప్రజలు

ఇరాన్ పై ఇజ్రాయెల్ బాంబు దాడులు కొనసాగిస్తుండటంతో, తమ ఇల్లు మిగులుతుందో లేదో తెలియని అనిశ్చితిలో రాజధాని తెహ్రాన్‌లోని అనేకమంది ట్రాఫిక్‌జామ్స్, పెట్రోల్ బంకు వద్ద క్యూలను దాటి నగరం విడిచిపోతున్నారు. "నాకు ప్రియమైనవారికి చెందిన జ్ఞాపకాలను, అవసరమైన కొన్ని వస్తువులను ప్యాక్ చేసుకున్నాను. నా మొక్కలకు నీళ్లు పోసి రోడ్డు మీదకి వచ్చాను. ఇకపై తిరిగి వస్తానో, రానో తెలియని ఈ పరిస్థితిలో ఇంటిని విడిచి వెళ్లడం గుండెను బరువెక్కిస్తోంది" అని ఒకరు రాశారు. ఎప్పటికైనా తిరిగి వస్తామో రాలేమో తెలియదు 'మా ఇంట్లో ఎప్పుడూ ఇంతటి బాధను అనుభవించలేదు. ఎప్పటికైనా తిరిగి వస్తామో రాలేమో తెలియదు" అని మరోకరు రాశారు. ఒక సోషల్ మీడియా యూజర్.. కంప్యూటర్, హెడ్‌ఫోన్స్ ఉన్న తన పని ప్రదేశపు ఫోటోను పోస్ట్ చేసి ఇలా రాశారు: నేను నా సంపాదన కోసం ఎంతో కష్టపడ్డా. నిద్రలేని రాత్రులు, జుట్టు తెల్లబడిపోయేంతలా కష్టపడి సంపాదించిన వస్తువులకు వీడ్కోలు పలికాను. నేను తిరిగి వచ్చినప్పుడు అవి ఇక్కడే ఉంటాయనకుంటున్నాను." యూనివర్సిటీలో చదువుకుని, ఇక్కడే పనిచేయానే కలలతో రాజధానికి వచ్చాను" అని కోటిమంది ప్రజలు నివసించే తెహ్రాన్ కు ఎందుకు వచ్చింది మరొక యూజర్ రాశారు. నేను కష్టపడి ప్రేమతో నా ఇంట్లో ఒక్కో వస్తువూ అమర్చాను. అందమైన నాఈ ప్రదేశానికి ఏదో ఒకరోజు తిరిగి రావాలనే ఆశతో మౌనంగా వీడ్కోలు చెప్పాను." ఆయన అన్నారు. ఇజ్రాయెల్ మొదట్లో అణు కేంద్రాలు, ఉన్నత స్థాయి వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంది. కానీ ఇప్పుడు నివాస ప్రాంతాలపై కూడా దాడులు చేస్తోంది. ఇరాన్ విడిచి వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సోమవారం నాడు ఆదేశించకముందే.. చాలా మంది ప్రజలు ఈ ప్రాంతం వదిలి వెళ్లిపోవడానికి సిద్ధమయ్యారు. స్థానికులకు ఇజ్రాయెల్ సైన్యం



హెచ్చరికలు ఉత్తర తెహ్రాన్‌లోని ఒక పెద్ద ప్రాంతాన్ని, నగరంలోని కొన్ని భాగాలను వెంటనే ఖాళీచేసి వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం స్థానికులను హెచ్చరించింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపిన నాల్గవ రోజున ఈ హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 224 మంది మరణించారు. ఇజ్రాయెల్ నగరాలపై తెహ్రాన్ ప్రతీకార క్షిపణి దాడులు చేయగా 24 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ మొదట్లో ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలు, ఉన్నత స్థాయి అధికారులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. కానీ ఆ తర్వాత నివాస ప్రాంతాలతో సహా రాజధానిపై అనేకసార్లు బాంబులు కురిపించింది. ఇది స్థానికుల్లో భయాందోళనలు రేకెత్తించింది. వృద్ధ తల్లిదండ్రులు, చిన్న పిల్లలు, వైద్య అవసరాల కోసం లేదంటే మరోదారిలేక.. అక్కడే ఉండాలని నిర్ణయించుకున్నామని కొంతమంది నివాసితులు చెప్పారు. మరో మహిళ.. తాను ఒంటరిగా ఉన్నానని, 800 కిలోమీటర్లు ప్రయాణించి షిరాజ్‌లోని తన కుటుంబం దగ్గరకు వెళ్లాలనుకుంటున్నానని చెప్పారు. గంటల తరబడి ట్రాఫిక్ తెహ్రాన్ నుంచి బయలుదేరిన స్నేహితులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారని ఆమె అన్నారు. "సాధారణంగా 1012 గంటలు పట్టే ప్రయాణానికి వారికి 20 గంటలు పట్టింది. బస్సు టిక్కెట్లు కూడా అందుబాటులో లేవు." అని ఆమె చెప్పారు. 'నిజం చెప్పాలంటే, నేను ఎక్కడికో వెళ్ళి, తిరిగి వచ్చి, నాశనమైపోయిన నా జీవితం గురించి ఆలోచించేంత ఓపిక నాకు లేదు. నేను అలిసిపోయాను. ఇన్నేళ్లుగా కోవిడ్, ద్రవ్యోల్బణం ఇలా ప్రతిసారి ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఇప్పుడు ఉన్న స్థితికి రావడానికి చాలా కష్టపడ్డాను. ఇదంతా నాశమైపోతుంది అన్నప్పుడు.. ఏం జరిగినా సరే.. నేను, నా పిల్లలు మా ఇంట్లో ఉండడమే నాకిష్టం. ఎందుకంటే మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టే శక్తి నాకు లేదు." అని ఆమె అన్నారు.

# భార్య కళ్లెదుటే భర్త హత్య..తల పట్టుకున్న పోలీసులు

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఆదివారం రాత్రి ఒక దారుణ ఘటన చోటుచేసుకుంది. మదనపల్లిలో జరిగిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ హత్య పలు అనుమానాలకు దారితీస్తోంది. 33 ఏళ్ల గంగాధర్ దారుణ హత్యలో అసలు నిజాలు రాబట్టే పనిలో పోలీసులు సొంత మనుషులనే అనుమానిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న గంగాధర్ ను భార్య బిడ్డల ముందే బండ రాళ్లతో కొట్టి హత మార్చిన దుండగుల అసలు టార్గెట్ ఏంటన్న దానిపై పోలీసులు ఫోకస్ పెట్టారు. రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లోకి చొరబడ్డ ఆరుగురు వ్యక్తులు గంగాధర్ ను భార్య వనిత కళ్ళ ఎదుటే కర్రలతో దాడి చేసి బండ రాళ్లతో కొట్టి హత మార్చారు. అనుమానిస్తున్న పరిస్థితి హత్యకు గురైన గంగాధర్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మదనపల్లి రూరల్ పోలీసులు హత్యకు గల కారణాలపై లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గంగాధర్ కు ఉన్న శత్రుత్వం, గొడవలపై ఆరా తీసిన పోలీసులు భార్యను కూడా అనుమానిస్తున్న పరిస్థితి ఏర్పడింది. గంగాధర్ భార్య వనితను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు, మరికొందరు అనుమానితులు కూడా విచారణ పేరుతో పీఎస్‌కు తరలించారు. భార్య కళ్లెదుటే భర్త హత్య..తల పట్టుకున్న పోలీసులు హత్యకు గల కారణాలపై లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గంగాధర్ కు ఉన్న శత్రుత్వం, గొడవలపై ఆరా తీసిన పోలీసులు భార్యను కూడా అనుమానిస్తున్న పరిస్థితి ఏర్పడింది. గంగాధర్ భార్య వనితను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు, మరికొందరు అనుమానితులు కూడా విచారణ పేరుతో పీఎస్‌కు తరలించా పోలీసుల విచారణ భార్య సహకారంతో పక్కా స్కెచ్ తోనే హత్య జరిగినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్న పోలీసులు, ఈ మేరకు సాక్షాలను సేకరించే పనిలో పడినట్లు తెలుస్తోంది. సినిమా థ్రిల్లర్ ను తలపించే కేసుగానే పోలీసుల విచారణ కూడా కొనసాగుతోంది. గంగాధర్ ను హత మార్చిన వారెవరో కనుగొనే పనిలో ఉన్న పోలీసులు తొందర్లోనే మిస్టరీని ఛేధిస్తామని చెబుతున్నారు. గంగాధర్ హత్య కేసులో భార్య ప్రమేయం ఉందా లేదా అన్న కోణంతో పాటు ఆరుగురు కలిసి చేసిన ఈ హత్య వెనుక ఉన్నదెవరన్నదే పోలీసులకు సైతం మిస్టరీగా మారింది.

# ఛానెల్‌పై మిసైల్ దాడి .. వణికిపోయిన ఇరాన్ యాంకర్

ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్ పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ దాడులను ముమ్మరం చేశాయి. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు కేంద్రాలు, అణుశుద్ధి కేంద్రాలే లక్ష్యంగా మెరుపు దాడులకు దిగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా రాజధాని టెహ్రాన్ లోని ఇరాన్ అధికారిక టీవీ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ న్యూస్ నెట్‌వర్క్ ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ క్షిపణి దాడి చేసింది. ఆ సమయంలో వార్తల లైవ్ నడుస్తుండగా.. ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఖండిస్తూ.. ఓ మహిళా యాంకర్ వార్తలు చదువుతున్నారు. అప్పుడే స్టూడియోపై మిసైల్ దాడి జరగడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆ లేడీ యాంకర్ అక్కడినుంచి పారిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. గంటముందే ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరికలు జారీ ఈ క్షిపణి దాడితో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ న్యూస్ నెట్‌వర్క్ వార్తల ప్రత్యక్ష ప్రసారాన్ని నిలిపివేసింది. టెహ్రాన్‌లో టీవీ స్టూడియోలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఈ దాడి జరగడానికి గంటముందే ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. మరోవైపు.. ఇరాన్‌పై వైమానిక ఆధిపత్యం సాధించినట్లు ఇజ్రాయెల్ సోమవారం వెల్లడించింది. పశ్చిమ ఇరాన్ నుంచి టెహ్రాన్ వరకు ఎయిర్‌స్పేస్ తమ కంట్రోల్‌లో ఉన్నట్లు ప్రకటించింది. ఇరాన్ మీడియాను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ కూడా హెచ్చరించారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ టెల్ అవీవ్ పౌరులను ఖాళీ చేయాలని పిలుపునిచ్చింది. వైరల్ అవుతున్న వీడియోలో ఆ మహిళా యాంకర్ వైరల్ అవుతున్న వీడియోలో ఆ మహిళా యాంకర్ భయంతో అల్లా హు" అని అరుస్తూనే స్టూడియోను మధ్యలోనే వదిలిపెట్టి పారిపోవడం స్పష్టంగా కనిపిస్తుంది. ఆ మహిళా యాంకర్ కామెంటరీ ఇస్తుండగా అకస్మాత్తుగా ఒక పెద్ద పేలుడు శబ్దం వినిపించింది. అనంతరం స్టూడియోలోకి పొగ వచ్చి చేరింది. అదే సమయంలో సీలింగ్ కూలినట్లు కనిపిస్తోంది. ఆమెతో పాటు స్టూడియోలోని ఇతర సిబ్బంది కూడా అరుపులు ఆ వీడియోలో వినిపించాయి.

"ఈ ప్రపంచం బాధ పడేది.
చెడ్డవారి హింసవల్ల కాదు, మంచివారి మౌనం వల్ల

- నెపోలియన్

# ఉత్కంఠభరిత పోరులో చివరకు నెదర్లాండ్స్ విజయం



టీ20 క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని క్షణం ఇది. నెదర్లాండ్స్, నేపాల్ మధ్య జరిగిన మ్యాచ్ మూడు సూపర్ ఓవర్ల వరకు వెళ్లింది. ఇదే పురుషుల టీ20 క్రికెట్‌లో తొలి సారి కావడం విశేషం. స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరిగిన ఈ మ్యాచ్ ఉత్కంఠ రేపింది. చివరికి నెదర్లాండ్స్ విజయం సాధించింది. చివరి ఓవర్‌లో నేపాల్‌కు 16 పరుగులు కావాల్సి ఉంది. నందన్ యాదవ్ క్రీజులో ఉండగా, నెదర్లాండ్స్ బౌలర్ కైల్ క్లెయిన్ బంతులు వేసాడు. నందన్ 4, 2, 2, 4 పరుగులతో మ్యాచ్‌ను టై చేశాడు. దీంతో మ్యాచ్ మొదటి సూపర్ ఓవర్‌కు వెళ్లింది. మొదటి సూపర్ ఓవర్‌లో నేపాల్ భారీ స్కోర్ చేసింది. కుశాల్ భుర్తెల్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. నెదర్లాండ్స్ బౌలర్ డేనియల్ డోరమ్ ఆ ఓవర్‌లో 19 పరుగులు ఇచ్చాడు. తర్వాత లెవిట్, ఓడౌడ్ కలిసి మరోసారి స్కోరు సమం చేశారు. మ్యాచ్ రెండో సూపర్ ఓవర్‌కు వెళ్లింది. రెండో సూపర్ ఓవర్ – మళ్లీ సమం నెదర్లాండ్స్ తొలి మూడు బంతుల్లో రెండు సిక్సర్లు బాదింది. కానీ నేపాల్ బౌలర్ లలిత్ రాజ్‌బంశీ మిగిలిన బంతుల్లో కట్టడి చేశాడు. చివరకు నెదర్లాండ్స్ 17 పరుగులు చేసింది. నేపాల్ తరఫున రోహిత్ పౌడెల్ సిక్స్, దీపేంద్ర ఫోర్ బాదారు. చివరి బంతికి 7 పరుగులు కావాల్సి ఉండగా, ఐరీ సిక్స్ కొట్టాడు. మరోసారి మ్యాచ్ టై అయింది. మూడో సూపర్ ఓవర్ – నెదర్లాండ్స్ దెబ్బ తొలిసారిగా మ్యాచ్ మూడో సూపర్ ఓవర్‌కు వెళ్లింది. నెదర్లాండ్స్ బౌలర్ జాక్ లయన్‌కాచెట్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. నేపాల్ కెప్టెన్ రోహిత్, రూపేశ్ వికెట్లు కోల్పోయారు. నేపాల్ ఒక్క పరుగు కూడా చేయలేకపోయింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన లెవిట్.. సందీప్ లమిచానే బౌలింగ్‌లో లాంగ్ ఆన్ మీదుగా భారీ సిక్స్ బాదాడు. మూడో సూపర్ ఓవర్‌లో ఒక్క బంతికే మ్యాచ్ ముగిస్తూ నెదర్లాండ్స్‌కు గెలుపు అందించాడు.

# సిరీస్‌గా రాబోతున్న రెట్రో




తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన రెట్రో – ఓటీటీలో స్ట్రీమింగ్, సిరీస్ వెర్షన్ పై ఆసక్తికర చర్చలు! తమిళ చిత్ర పరిశ్రమలో సూర్యకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన నటించిన ప్రతీ సినిమాపై భారీ అంచనాలు ఉంటాయి. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి, మంచి విజయం సాధించిన చిత్రం రెట్రో. ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాకు యువ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ శరణ్ ఓ ప్రత్యేక గీతంలో మెరిసింది. 65 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రాన్ని సూర్య, జ్యోతిక కలిసి నిర్మించారు. మే 01న విడుదలైన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలు అందుకున్నప్పటికీ, తమిళంలో మాత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. సినిమా విడుదలైనప్పటి నుండీ దీనిపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు పంచుకున్నారు. రెట్రో సిరీస్ వెర్షన్ పై కార్తీక్ సుబ్బరాజు ప్రణాళికలు రెట్రో చిత్రాన్ని కేవలం ఒక సినిమాగానే కాకుండా, ఒక సిరీస్ వెర్షన్‌గా కూడా తీసుకురావాలని కార్తీక్ సుబ్బరాజు ఆలోచిస్తున్నట్లు ప్రకటించారు. రాబోయే నాలుగు నెలల్లో ఈ సిరీస్ వెర్షన్‌ను విడుదల చేయాలని ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నానని ఆయన తెలిపారు. సినిమాలోని పాత్రల లోతును, వాటి మధ్య సంబంధాలను మరింత విపులంగా చూపించాలనేది సుబ్బరాజు ఆలోచనగా తెలుస్తోంది. అయితే, ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సుముఖంగా లేదని, అందుకే వారితో చర్చలు జరుపుతున్నానని సుబ్బరాజు పేర్కొన్నారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌తో జరుగుతున్న చర్చలు విజయవంతమైతే, రెట్రో అభిమానులకు మరింత వినోదాన్ని పంచే అవకాశం ఉంది. ఎపిసోడ్‌లుగా రెట్రో – హాస్యం, ప్రేమ, యాక్షన్ హైలైట్స్ కార్తీక్ సుబ్బరాజు రెట్రో ను కొన్ని ఎపిసోడ్‌లుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాలు ఉండేలా చూస్తున్నానని ఆయన వెల్లడించారు. ప్రతీ ఎపిసోడ్‌లో హాస్యం, ప్రేమ, యాక్షన్ వంటి అంశాలను హైలైట్ చేయాలనేది తన ఆలోచన అని సుబ్బరాజు చెప్పారు. ఈ సిరీస్ వెర్షన్ ద్వారా సినిమాలోని వివిధ పార్శ్వాలను మరింత విస్తృతంగా చూపించి, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలని ఆయన భావిస్తున్నారు. సినిమాకు లభించిన అద్భుతమైన స్పందన, ముఖ్యంగా తమిళంలో సాధించిన విజయం, ఈ సిరీస్ వెర్షన్ ఆలోచనకు మరింత బలాన్ని చేకూర్చింది. కార్తీక్ సుబ్బరాజు వంటి సృజనాత్మక దర్శకుడు ఈ ప్రాజెక్ట్‌ను చేపడితే, రెట్రో సిరీస్ కూడా సినిమా లాగే పెద్ద విజయం సాధిస్తుందని సినీ వర్గాల్లో అంచనాలు ఉన్నాయి. నెట్‌ఫ్లిక్స్‌తో చర్చలు సజావుగా సాగి, రెట్రో సిరీస్ వెర్షన్ నిజంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందో లేదో చూడాలి.

# ఒడిశా బీచ్‌లో విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

ఒడిశాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం గోపాల్‌పూర్ బీచ్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన దారుణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ కాలేజ్ విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి సముద్రతీరానికి వెళ్లిన సమయంలో




10 మంది దుండగుల గుంపు విద్యార్థినిపై దాడికి పాల్పడి యువతిపై సామూహిక అత్యాచారం చేశారు. అత్యంత హేయంగా ఆమె స్నేహితుడిని కొట్టి ఒకచోట బంధించి ఉంచి, యువతిపై అమానుషంగా అఘాయిత్యానికి ఒడిగట్టిన దుండగుల తీరు మానవత్వాన్ని సిగ్గుపడేలా చేసింది. ఈ ఘటనపై పోలీసులకు బాధిత యువతి ఫిర్యాదు చేయగా, వారు వెంటనే కేసును నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పూర్తి వివరాలు బాధిత యువతి తన మిత్రుడితో కలిసి ఆదివారం రాత్రి గోపాల్‌పూర్ బీచ్‌కి వెళ్లింది. ఈ సమయంలో అక్కడకు వచ్చిన 10 మంది వ్యక్తుల గుంపు వారిపై దాడి చేశారు. అనంతరం ఆ యువకుడ్ని తాడుతో కట్టేసి, అతడి కళ్లముందే ఆమెపై అత్యాచారం చేశారు. ఈ ఘటనపై బాధితురాలు గోపాల్‌పూర్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో సోమవారం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదుచేసిన పోలీసులు ఏడుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మిగతా ముగ్గురి కోసం గాలిస్తున్నట్టు తెలిపారు. ఒడిశాలోని అతి ప్రముఖ బీచ్ రిసార్ట్ ప్రాంతాలలో గోపాల్‌పూర్ ఒకటి. దేశం నలుమూలల నుంచి పర్యాటకులు ఇక్కడికి తరలివస్తుంటారు. క్రిమినల్ రికార్డు గోపాల్‌పూర్ బీచ్ వద్ద కాలేజ్ విద్యార్థినిపై జరిగిన గ్యాంగ్‌రేప్ కేసులో అనుమానితులను సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు బెరహంపూర్ ఎస్పీ శరవణ్ వివేక్ తెలిపారు. ముగ్గురు అనుమానితులు పరారీలో ఉన్నారని, వారి కోసం పలు ప్రాంతాల్లో గాలింపు జరుపుతున్నట్లు చెప్పారు. వారికి క్రిమినల్ రికార్డు ఉందా లేదా అన్నదాన్ని కూడా పరిశీలిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. గత వారం పూరీ బీచ్ రిసార్ట్‌లో ఇంటర్ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. వారం వ్యవధిలోనే ఒడిశా బీచ్‌లో జరిగిన రెండో ఘటన కావడం కలకలం రేపుతోంది. ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో బాధితురాలిని ఆమె స్నేహితుడు పోలీస్‌స్టేషన్‌కి తీసుకొచ్చాడు. అత్యాచారానికి పాల్పడిన దుండగులు మద్యం సేవించి ఉన్నారని తెలిపాడు. వైద్య పరీక్షలు వారు నీచమైన కామెంట్లు చేయడంతో ఆమె స్నేహితుడు అభ్యంతరం తెలిపాడు. ఆపై యువకుడిపై దాడి చేసి, అతడ్ని బంధించారు. యువతిపై ఒక్కొక్కరుగా పలుసార్లు అత్యాచారం చేశారు. కాగా, బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు పోలీసులు తెలిపారు. షాక్‌లో ఉన్న ఆమెకు కౌన్సెలింగ్ అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఘటనపై స్థానికులు, పర్యాటక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బీచ్‌లో భద్రతపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. కఠిన చర్యలు బాధితురాలికి న్యాయం జరగాలని, నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసంఘాలు నినదిస్తున్నాయి. ఈ కేసులో నిందితులను పట్టుకుని, వేగంగా విచారణ జరిపి, కఠిన శిక్షలు విధించినప్పుడే న్యాయం జరుగుతుందననిపిస్తుంది. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా సమాజం చైతన్యంతో ముందుకు సాగాలి.

# విరాట్ కోహ్లీకి సచిన్ కంటే బౌలింగ్ చేయడం కష్టం: అండర్సన్



టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విశ్వవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నాడు. తన ఆత్మవిశ్వాసం, పట్టుదల, అద్భుత బ్యాటింగ్ సామర్థ్యంతో కోహ్లీ ప్రపంచ క్రికెట్‌ను ఆకర్షించడమే కాదు, ప్రత్యర్థుల నుంచి కూడా ప్రశంసలు పొందుతున్నాడు. ఇటీవల ఇంగ్లండ్‌కు చెందిన దిగ్గజ పేస్ బౌలర్ జేమ్స్ అండర్సన్ కోహ్లీపై భారీగా ప్రశంసలు కురిపించడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంగ్లండ్ మాజీ పేసర్ జేమ్స్ అండర్సన్, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అండర్సన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ అత్యుత్తమ బ్యాటర్ అని కితాబిచ్చాడు. అతనితో పోటీని ఆస్వాదించానని చెప్పాడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కంటే విరాట్ కోహ్లీకి బౌలింగ్ చేయడమే కష్టమని అభిప్రాయపడ్డాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అండర్సన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఆధిపత్యం సచిన్ కంటే విరాట్ కోహ్లీకి బౌలింగ్ చేయడంలోనే తాను సవాల్‌ను ఎదుర్కొన్నట్లు చెప్పాడు. 2014లో తొలి ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా విరాట్ కోహ్లీ తడబడ్డాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బాల్స్ బలహీతను బయటపెట్టుకున్నాడు. దాంతో ఆ బలహీతనను ఉపయోగించుకొని అతనిపై ఆధిపత్యం చలాయించాను. కానీ 2018 పర్యటనలో విరాట్ కోహ్లీ ఆ బలహీనతను అధిగమించాడు. ఆ సమయంలో అతను భిన్నమైన ఆటగాడిగా కనిపించాడు. నాతో పాటు మా బౌలర్లందరిపై పైచేయి సాధించాడు. విరాట్ కోహ్లీతో పోలిస్తే సచిన్ టెండూల్కర్ భిన్నమైన ఆటగాడు. అతను గొప్ప బ్యాటర్. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రశాంతంగా ఉంటాడు. తొలి పేసర్ కానీ విరాట్ ఢీ అంటే ఢీ అంటాడు. భావోద్వేగాలను నియంత్రించుకోలేడు. అతనితో పోటీపడడాన్ని ఆస్వాదిస్తాను. కోహ్లీలో ఉన్న పోటీతత్వం, పరిస్థితులకు అనుగుణంగా తన ఆటను మార్చుకునే సామర్థ్యం అతన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయి. అని అండర్సన్ చెప్పుకొచ్చాడు. 188 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన జేమ్స్ అండర్సన్ 704 వికెట్లు తీసాడు. 700 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి పేసర్‌గా చరిత్రకెక్కాడు. 32 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న అండర్సన్ 3 సార్లు 10 వికెట్ల ఘనతను సాధించాడు. గతేడాదే అండర్సన్ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇటీవలే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# సితారే జమీన్ పర్ నుండి శుభ మంగళమ్ పాట విడుదల

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్, అందాల తార జెనీలియా ప్రధాన పాత్రల్లో నటించిన సితారే జమీన్ పర్ సినిమా విడుదలకు ముందే ఎన్నో ఆసక్తికరమైన విషయాలతో వార్తల్లో నిలుస్తోంది. ఆమిర్ ఖాన్ ఎప్పుడూ విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, తన సినిమాలతో సమాజానికి ఏదో ఒక సందేశాన్ని ఇస్తుంటారనే విషయం తెలిసిందే. ఈ కోవలోనే తారే జమీన్ పర్‌ఖి వంటి బ్లాక్‌బస్టర్ సినిమాను అందించిన ఆమిర్, ఇప్పుడు దానికి సీక్వెల్ గా సితారే జమీన్ పర్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. అయితే, ఈ సినిమాకు సంబంధించి సెన్సార్ విషయంలో కొన్ని చిక్కులు ఎదురయ్యాయని, సెన్సార్ సర్టిఫికెట్ ఇంకా నిర్మాతల చేతికి రాలేదని బాలీవుడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయినప్పటికీ, ఆమిర్ ఖాన్ మాత్రం తన షెడ్యూల్ ప్రకారం సినిమా ప్రమోషన్స్‌ను ముమ్మరం చేశారు. శుభ మంగళం పాటతో ఆకట్టుకుంటున్న సితారే జమీన్ పర్ తాజాగా ఈ సినిమా నుండి శుభ మంగళం అనే పాటను విడుదల చేశారు. ఈ ఫీల్ గుడ్ సాంగ్ ఇప్పటికే నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. సాధారణంగా ఆమిర్ ఖాన్ సినిమాల్లో పాటలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. అవి కేవలం వినోదాన్ని పంచడమే కాకుండా, సినిమా కథకు బలాన్ని చేకూరుస్తుంటాయి. శుభ మంగళం పాట కూడా అదే కోవకు చెందింది. సౌతిండియన్ వెడ్డింగ్ పార్టీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ పాటలో ఆమిర్ ఖాన్, జెనీలియా తమదైన స్టైల్‌లో అలరించారు. వారితో పాటు బాస్కెట్ బాల్ టీమ్ సభ్యులు కూడా ఈ పాటలో భాగమయ్యారు. శంకర్, ఎషాలన్, లాయ్ త్రయం స్వరపరిచిన ఈ పాటను ప్రముఖ గాయకులు శంకర్ మహదేవన్, అమితాబ్ భట్టాచార్య ఆలపించారు. ఈ పాట లిరిక్స్‌ను కూడా అమితాబ్ భట్టాచార్యనే రాయడం విశేషం. పాటలోని సంగీతం, సాహిత్యం, దృశ్యాలు అన్నీ కలిసి ఒక ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. ఈ పాట




సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

**సెన్సార్ చిక్కులు: ఎందుకు?**

సితారే జమీన్ పర్థ్ సినిమా దివ్యాంగుల ఇతివృత్తంతో, బాస్కెట్ బాల్ కాంపిటీషన్ నేపథ్యంలో తెరకెక్కింది. ఆమిర్ ఖాన్ ఈ సినిమాలో బాస్కెట్ బాల్ కోచ్‌గా నటించారు. గతంలో తారే జమీన్ పర్ సినిమాలో డిస్లెక్సియాతో బాధపడే పిల్లవాడి కథను హృద్యంగా చూపించి ఆమిర్ ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు సితారే జమీన్ పర్ కూడా అదే స్ఫూర్తితో దివ్యాంగుల సమస్యలు, వారి విజయాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ సినిమాలో కొన్ని సెన్సిబుల్ సీన్స్ ఉండటం వల్ల సెన్సార్ అభ్యంతరాలను ఎదుర్కొంటోందని సమాచారం. దివ్యాంగుల జీవితాలకు సంబంధించిన సున్నితమైన అంశాలను చిత్రీకరించేటప్పుడు, వాటిని ఎంతో జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా చూపించాల్సి ఉంటుంది. బహుశా, ఆమిర్ ఖాన్ మరియు దర్శకుడు ఆర్.ఎస్. ప్రసన్న ఈ అంశాలను తమదైన శైలిలో చూపించినందువల్లనే సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేసి ఉండవచ్చు. అయితే, ఈ చిక్కులు ఎప్పటిలోగా తొలగిపోతాయో, సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో తెలియాల్సి ఉంది. ఆమిర్ ఖాన్ ప్రమోషనల్ స్ట్రాటజీ సెన్సార్ సమస్యలు ఉన్నప్పటికీ, ఆమిర్ ఖాన్ మాత్రం సినిమా ప్రమోషన్స్‌ను ఆపడం లేదు. ఇది ఆయన సినిమాల పట్ల ఉన్న అంకితభావాన్ని, నమ్మకాన్ని తెలియజేస్తుంది. తన షెడ్యూల్ ప్రకారం ప్రమోషన్స్‌ను కొనసాగించడం ద్వారా, సినిమాపై బజ్‌ను తగ్గకుండా చూసుకుంటున్నారు. "శుభ మంగళం" పాట విడుదల ఈ ప్రమోషన్స్‌లో ఒక భాగమే. ఆమిర్ ఖాన్ ఎప్పుడూ తన సినిమా విడుదలకు ముందు వినూత్న ప్రచార పద్ధతులను అవలంబిస్తుంటారు. పీకే సినిమా సమయంలో ఆయన పోస్టర్లు, దంగల్ సమయంలో ఆయన మేకోవర్ వంటివి ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తించాయి. సితారే జమీన్ పర్ విషయంలో కూడా ఆయన అదే వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు కనిపిస్తోంది. సెన్సార్ సమస్యలు పరిష్కరించబడిన తర్వాత, సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తారని ఆశిద్దాం. అప్పటి వరకు, శుభ మంగళం పాటను ఆస్వాదిస్తూ, సితారే జమీన్ పర్ కోసం వేచి చూద్దాం. ఈ సినిమా దివ్యాంగుల పట్ల సమాజంలో అవగాహనను పెంచుతుందని, వారి సామర్థ్యాలను గుర్తించేలా చేస్తుందని ఆశిస్తున్నాము.

# మంచి సంబంధం కుదరాలంటే?

కళ్యాణప్రదం వాస్తు, జ్యోతిష్యం ప్రకారం తూర్పు దిక్పాలకుడు ఇంద్రుడు. తూర్పు దిగ్పతి శుక్రుడు. దక్షి ణం దిగ్పతి యముడు. దక్షి ణ



దిక్పాలకుడు కుజుడు. ఆగ్నేయంలో దిగ్పతి చంద్రుడు. ఆగ్నేయ దిక్పాలకుడు అగ్నిదేవుడు. ఇంద్రునికి, శుక్రుడికి, యమధర్మరాజుకి, అగ్నిదేవుడికి, చంద్ర గ్రహానికి, కుజ గ్రహానికి, ఇద్దరు వ్యక్తుల వివాహ బంధం విషయంలో, చాలా దగ్గర కారకత్వ సంబంధం ఉంటుంది. ఈ రెండు దిక్కులు (తూర్పు, దక్షిణం దిక్కులు) కలిసే మూల ఆగ్నేయం. అంటే అగ్నిదేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు చేసే చిన్న ప్రయత్నాలు కూడా కళ్యాణప్రదంగా గొప్ప ఫలితాలను ఇస్తాయి. వీరి అనుగ్రహంతో జరిగే వివాహాలు సకల సంపదలతో సత్సంబంధాలుగా కలకాలం నిలబడేటట్టుగా ఎక్కువ అవకాశాలు ఏర్పడతాయి. మంచి సంబంధాల కోసం ఆగ్నేయ ప్రసన్న ప్రక్రియ పెళ్లిచూపుల రోజున ఆగ్నేయంలో చేయవలసిన ఒక చిన్న ప్రక్రియ ఉంటుంది. పొద్దున్నే స్నానం చేసి శుచిగా ఈ ప్రక్రియ చేయండి. పెళ్లిచూపులు ఎవరికైతే జరుగుతున్నాయో ఆ అబ్బాయి అయినా/అమ్మాయి అయినా సరే వాళ్లే చేయటం శ్రేష్టం. వాళ్ల వల్ల కానప్పుడు వాళ్లకు సంబంధించిన రక్త సంబంధీకులు, లేదా పెద్దలు ఈ పని చేయటం ద్వితీయ శ్రేష్టం. ఇంటిలోపల, ఆగ్నేయ మూలన ఈ పని చేయవలసి ఉంటుంది. సాధారణంగా ఇంటికి ఆగ్నేయంలో వంటగది ఉంటుంది. అక్కడ ఆగ్నేయంలో (అలా కాకుండా అక్కడ ఇంకేదో.. బెడ్రూమ్ ఉంటే ఆ రూమ్లోనే ఆగ్నేయ మూలలో) ఒక బర్నర్ గానీ, స్టవ్ నీ వెలిగించండి. ఆవుపాలు పోసిన గిన్నెను స్టవ్ మీద పెట్టండి. ఇప్పుడు స్టవ్. ఆ పాలు పొంగిపోవడం మీరు చూడాలి. అప్పుడు ఆ పాలతో ఏదైనా తీపి వంటను చేయండి. తాటిబెల్లం ప్రధానం. అది దొరకనప్పుడు మామూలు బెల్లం లేదా పంచదారను ద్వితీయ ప్రాధాన్యంగా వాడవచ్చు ఆ వంట పరమాన్నం కావచ్చు, సేమ్యా కావచ్చు, రవ్వకేసరి కావచ్చు. చక్కగా డ్రైఫ్రూట్స్ వేసి రుచిగా వంట చేయండి. దాన్ని ఒక చిన్న గిన్నెలో లేదా ఆకుదొప్పలో గానీ పెట్టి ఇంట్లో మీరు ప్రతిరోజూ పూజలు చేసే చోట దీపారాధన చేసి, ఈ తీపి వంటకాన్ని నైవేద్యంగా హారతితో సమర్పించండి. పెళ్లిచూపులు జరిగే రోజున పొద్దున, మధ్యాహ్నం లేక సాయంత్రం ఎప్పుడు ఉన్నా సరే, మీరు ఈ ఆగ్నేయ ప్రక్రియను, నైవేద్య సమర్పణ పనిని వీలైనంత పొద్దున్నే శుచిగా చేయాలి. సంబంధం కుదరాలంటే?అమ్మాయి కావచ్చు, అబ్బాయి కావచ్చు. ఇంట్లో ఈ ప్రక్రియ చేసుకున్న తర్వాత పెళ్లిచూపులకి రెడీ అవ్వండి. పెళ్లిచూపులు సాధారణంగా అమ్మాయివాళ్ల ఇంట్లో జరుగుతాయి. ఏదైనా గుడిలో ఏర్పాటు చేస్తారు. లేదా ఏదైనా రెస్టారెంట్లో మీ ఇద్దరికీ ప్రత్యేకంగా కూడా ఏర్పాటు చేయవచ్చు. ఉత్సాహంగా. విచక్షణతో మెలగండి. అంతే! అయితే ఈ మీకు కుదురుతుంది అని నేను చెప్పటం లేదు. ఒకవేళ అది మీకు తగిన సంబంధం కాకపోతే, మీ ఇద్దరికీ కుదరని స్వభావాలు ఉన్నట్లయితే తర్వాత విడిపోయి బాధ పెట్టేది, మోసపూరితమైనది అయితే ఆ సంబంధం మీకు కుదరదు. మీరు వారికి నచ్చకపోవచ్చు. లేదా వారు మీకు నచ్చకపోవచ్చు. సంబంధం వీగిపోతుంది. విచారించనవసరం లేదు. అది మీ అభిరుచికి తగిన మంచి సంబంధం అయితే మీ అన్యోన్య దాంపత్యానికి పునాది. వేసేదైతే, ఒకరినొకరు సపోర్ట్ చేసుకుంటూ కలకాలం నిలువగలిగేదైతే తప్పకుండా కుదురుతుంది. పెళ్లిచూపులు పెట్టుకున్న ప్రతిసారీ ఈ ప్రక్రియ మీరు చేయండి. కొన్ని సంబంధాలు తప్పిపోవచ్చు. అది మీ మంచి కోసమే అని గ్రహించండి. కానీ ఈ ప్రక్రియ వలన మీకు మంచి సంబంధమే నిలుస్తుంది. విడాకులు తీసుకున్న వాళ్లకోసం ఇదివరకే పెళ్ళిళ్ల అయి, బాధలు పడి, విడాకులు తీసుకున్నవాళ్లు ఈసారి ఒక మంచి సంబంధం కావాలనుకుంటే ఈ ప్రక్రియను చేయండి. ఇంతకు ముందులా కాకుండా, ఈసారి మంచి సంబంధం



దొరుకుతుంది. ఆనందంగా సంబంధం తప్పకుండా జీవితాన్ని ఆస్వాదించండి

# ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడి.. 14 మంది మృతి

రష్యా 440కి పైగా డ్రోన్లు మరియు 32 క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడిలో కనీసం 14 మంది మరణించారు, 116 మంది గాయపడ్డారు. మరణించిన వారిలో ఒకరు 62 ఏళ్ల అమెరికా పౌరుడు కూడా ఉన్నారు. కీవ్‌లోని సోలోమియాన్స్కి ప్రాంతంలోని తొమ్మిది అంతస్తుల నివాస భవనం ఒక క్షిపణి దాడిలో పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడి ఉక్రెయిన్ రాజధాని పై అత్యంత తీవ్ర దాడులలో ఒకటిగా పరిగణించబడుతోంది. హౌసింగ్ కాంప్లెక్స్‌ను తాకిన మంటలు రష్యా ప్రయోగించిన డ్రోన్ ఓ హౌసింగ్ కాంప్లెక్స్‌ను తాకింది. దీంతో అక్కడ పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దాడిలో 14 మంది మరణించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలిస్తున్నారు. ఈ దాడిలో దాదాపు 40 మందికిపైగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రష్యా దాడికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరోవైపు రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తారాస్ మెల్నిచుక్ టెలిగ్రామ్‌లో ప్రకటించారు. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని ఉక్రెయిన్ వార్తా సంస్థ కీవ్ వెల్లడించింది.

# ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో కుల్దీప్ యాదవ్ ని కూడా ఆడనివ్వాలి: హర్భజన్



ఇంగ్లండ్ పర్యటనకు సంబంధించి ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమిండియా సిద్ధమైంది. వేదికగా లీడ్స్‌లోని హెడ్డింగ్లీ మైదానం ఎంచుకోబడింది. ఈ నెల 20వ తేదీ నుంచి తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇదే మ్యాచ్‌తో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 సీజన్‌కి ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే ఈ సిరీస్‌కు సంబంధించిన సన్నాహకాలను టీమిండియా పూర్తి చేసుకుంది. సీక్రెట్‌గా ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడింది. అయితే సాధారణంగా ఇంగ్లండ్ కండీషన్స్ పేస్‌కు అనుకూలంగా ఉంటాయి. ఇటీవల జరిగిన సిరీస్‌లు కూడా ఇదే విషయాన్ని తెలియజేశాయి. అయితే భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగే మ్యాచ్‌లకు స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్లు తయారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇంగ్లండ్ పేస్ విభాగం బలహీనంగా ఉండటంతో ఆ జట్టు స్పిన్ పిచ్‌లకు మొగ్గు చూపవచ్చనే ప్రచారం జరుగుతోంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ ఈ క్రమంలోనే భారత్‌తో సిరీస్‌కు స్పిన్, పేస్‌కు అనుకూలంగా ఉండే వికెట్లను సిద్ధం చేయవచ్చని తెలుస్తోంది. ఈ వార్తల నేపథ్యంలోనే టీమిండియా రవీంద్ర జడేజా ఒక్కడిపైనే ఆధారపడకూడదని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. రవీంద్ర జడేజాతో పాటు ఓ స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను కూడా ఆడించాలని సూచిస్తున్నారు. జడేజా ఒక్కడినే నమ్ముకుంటే కుదరదని, స్పెషలిస్ట్ స్పిన్నర్ అయిన కుల్దీప్ యాదవ్ ను కూడా తుది జట్టులో ఆడించాలని టీమిండియా వెటరన్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు. వారికి ఆ సామర్థ్యం ఉంది. అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. భారత్ నలుగురు పేసర్లు, ఒక్క స్పిన్నర్‌తో బరిలోకి దిగే అవకాశంఉంది. కుల్దీప్‌జడేజా లాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలరు. ఎలాంటి కండిషన్స్‌లోనైనా రాణించే సత్తా ఈ ఇద్దరి స్పిన్నర్లకు ఉందని చెప్పాడు. ఇటీవల లార్డ్స్ వేదికగా జరిగిన సౌతాఫ్రికా వర్సెస్ ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్లో స్పిన్నర్లు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు. స్వింగ్ బౌలింగ్‌కు ఇంగ్లండ్ కండిషన్స్ అనుకూలంగా ఉంటాయి. వాతావరణం చల్లగా ఉండి, పిచ్‌పై గ్రాస్ ఉంటే పేసర్లకు తిరుగుండదు. అయితే నాలుగు, ఐదో రోజు వరకు మ్యాచ్ సాగితే మాత్రం స్పిన్నర్లు కీలకమవుతారు.